


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


గ్రూప్-2 టాపర్‌గా ఇంగ్లండ్





సంపుటి : 14 సంచిక : 60 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 28-02-2026 పేజీలు :12 వెల :03/-


## పంచసూత్రాలు, అగ్రిటెక్‌తో వ్యవసాయాభివృద్ధి

**శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

**లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్**



పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శాసనసభలో వ్యవసాయశాఖ డిమాండ్‌పై జరిగిన చర్చ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో వ్యవసాయం దెబ్బతిందని చెప్పారు. ప్రస్తుతం అభివృద్ధి దిశగా కార్యాచరణ చేపట్టామని, జాతీయ జిడిపిలో రాష్ట్ర వ్యవసాయ వాటా పదిశాతం ఉందని అన్నారు. రాష్ట్రంలో డిమాండు ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా పంటలకు మంచిధర వస్తుందని అన్నారు.

## ముంబయి చేరుకున్న కెనడా ప్రధాని మార్క్ కార్నీ



నాలుగు రోజుల భారత్ పర్యటనలో భాగంగా కెనడా ప్రధాని మార్క్ కార్నీ శుక్రవారం ముంబయి చేరుకున్నారు. నేడు కార్నీ ముంబయిలోని పలువురు వ్యాపారవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం ముంబయలోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం న్యూఢిల్లీ చేరుకోనున్న మార్క్ కార్నీ .. సోమవారం ప్రధాని మోడీ, విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జయశంకర్‌తో వేర్వేరుగా సమావేశం కానున్నారు. భారత్‌తో పలు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోనున్నారు. సోమవారం కెనడాకు తిరిగి వెళ్లే ముందు భారత్-కెనడా సిఇఒ ఫోరమ్‌మలో ప్రసగించనున్నారు.

## విషమంగానే కల్తీ పాల బాధితులు

**11 మందికి వెంటిలెటర్‌పై చికిత్స**

**మరో నలుగురికి డయాలసిస్**



తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనలో బాధితుల పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. ప్రస్తుతం 15 మంది బాధితులు ఇంకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. వారిలో 11 మందికి వెంటిలెటర్‌పై చికిత్స అందిస్తుండగా, మరో నలుగురికి డయాలసిస్ చేస్తున్నారు. ముగ్గురు చిన్నారులు రుహన్యరుద్రితార్వి, జైక్రిత్, డి రితిక్‌లకు రాజమహేంద్రవరం రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో వెంటిలెటర్‌పై చికిత్స అందిస్తున్నారు.

## వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సిఇఒ బోర్గే బ్రెండే రాజీనామా



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఇఎఫ్) ప్రెసిడెంట్, సిఇఒ బోర్గే బ్రెండే తన పదవికి రాజీనామా చేశారు. లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ఆయనకు ఉన్న సంబంధాలపై స్వతంత్ర దర్యాప్తు ప్రారంభమైన కొద్ది వారాలకే ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. అమెరికా న్యాయశాఖ వెల్లడించిన వివరాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది. ఎప్‌స్టీన్‌తో బ్రెండే మూడుసార్లు వ్యాపార విందులలో పాల్గొన్నారని, అలాగే ఈమెయిల్, టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా సంభాషించా రని నివేదికలు వెల్లడించాయి. బ్రెండే 2017లో డబ్ల్యుఇఎఫ్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తన రాజీనామాపై స్పందిస్తూ బ్రెండే ఇలా పేర్కొన్నారు:

## రష్యాలో పర్యటించనున్న పాకిస్థాన్ ప్రధాని

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ రష్యాలో పర్యటించనున్నారు. ప్రధాని వచ్చే వారం రష్యా వెళ్లనున్నారని సెనెటర్ ముషాహిద్ హుస్సేన్ సయ్యద్ శుక్రవారం తెలిపారు. సెనెట్ డిఫెన్స్ కమిటీ చీఫ్ అయిన ముషాహిద్ సయ్యద్ మాస్కో-ఇస్లామాబాద్ మీడియా ఫోరమ్‌లో ఈ ప్రకటన చేశారు.ఇమ్రాన్ ఖాన్ రష్యాను సందర్శించిన చివరి పాకిస్థాన్ ప్రధాని.

## లిక్కర్ స్కామ్ కేసులో కవితకు క్లీన్‌చిట్



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం విధానం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితపై సీబీఐ నమోదు చేసిన అన్ని అభియోగాలను కొట్టివేస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కవితపై సీబీఐ మోపిన ఆరోపణలన్నింటినీ కోర్టు తోసిపుచ్చింది.

## పంచాయతీ కార్యదర్శుల కొరత



గ్రామీ ణ ప్రాంతాల పాలనలో కీ లకపాత్ర పోషించే పం చాయతీ కార్యదర్శుల కొర త మండలంలో వేధిస్తోం ది. గ్రామ పంచాయతీ ల లో ప్రభుత్వ పథకాల అ మలు, పన్నుల వసూలు, రికార్డులు, గ్రామసభల నిర్వహణ వంటి బాధ్యతలు ప్రధానంగా కార్య దర్శులపైనే ఉంటాయి. సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందుల్లో ప్రజలు.గ్రామీ ణ ప్రాంతాల పాలనలో కీ లకపాత్ర పోషించే పం చాయతీ కార్యదర్శుల కొర త మండలంలో వేధిస్తోం ది. గ్రామ పంచాయతీ ల లో ప్రభుత్వ పథకాల అ మలు, పన్నుల వసూలు, రికార్డులు, గ్రామసభల నిర్వహణ వంటి బాధ్యతలు ప్రధానంగా కార్య దర్శులపైనే ఉంటాయి. అయితే పంచాయతీ కార్యాలయాల్లో అవసర మైన స్థాయిలో నియమకాలు జరుగక పోవడంతో గ్రామాలలో పాలన సక్రమంగా సాగడం లేదని ప్రజలు వా పోతున్నారు.

## సుపోషణ్ అభియాన్‌లో రాష్ట్రం అగ్రగామి

**మంత్రి సంధ్యారాణి**



మహిళా శిశు సంక్షేమ శాఖ సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని ఆ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన 'సుపోషిత్ గ్రామ పంచాయత్ అభియాన్'లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని, ఇది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల కృషి వల్లే సాధ్యమైందని ఆమె కొనియాడారు. శాసనసభ మీడియా పాయింట్లో శు క్రవారం ఆమె మాట్లాడారు. రాష్ట్రంలోని 20 జిల్లాల నుంచి మొత్తం 76 గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయి అవార్డులకు ఎంపికయ్యాయని తెలిపారు. అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా నుంచి 11 పంచాయతీలు, అత్యల్పంగా ఎన్‌టిఆర్, తిరుపతి జిల్లాల్లో ఒక్కొక్క పంచాయతీ ఈ అవార్డులు పొందాయని వెల్లడించారు. ఎంపికైన ప్రతి పంచాయతీకి రూ.లక్ష నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న న్యూఢిల్లీలో జరిగే వేడుకలో ఈ పంచాయతీల ప్రతినిధులకు అవార్డులు ప్రదానం చేస్తారన్నారు.

## కమ్మేస్తున్న కాలుష్యం



కాలుష్యం వెదజల్లడంలో ఆటోలు, బస్సులు పోటీపడుతున్నాయి. ఒకదానికి మించి మరొకటి అన్నట్టు బుసలు కొడుతున్నాయి. మహానగరంలో వాహన కాలుష్య నమోదులో అత్యధికంగా బస్సులు, ఆటోలే ఉన్నాయి. ఇటీవల ఆర్టీఏ అధికారులు కాలుష్య వాహనాలపై చేసిన తనిఖీల్లో బస్సులు, ఆటోలతోనే అత్యధిక కాలుష్యం నమోదవుతున్నట్టు గుర్తించారు. కాలం చెల్లిన వాహనాలు అత్యధికంగా ఉండటం వల్ల వాటి నుంచి పొగలు చిమ్ముతున్నాయి. చాలా వరకు పీయూసీ లేకుండానే అవి రాకపోకలు సాగిస్తున్నాయి.

## హస్తం నేతల ఆగడాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హస్తం నేతల హవా నడుస్తున్నది. యథేచ్ఛగా ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తున్నారు. ఎమ్మెల్యే ఫొటో పెట్టుకొని స్థానిక కాంగ్రెస్ నేతలే అధికార కార్యక్రమాల్లో పాల్గొంటూ పనులు కానిచ్చేస్తున్నారు. యథేచ్ఛగా ప్రొటోకాల్ ఉల్లంఘన.



## భారత్, పాక్ అణు యుద్ధాన్ని నేనే ఆపా : ట్రంప్



స్టేట్ ఆఫ్ ది యూనియన్ ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు. అమెరికాకు స్వర్ణయుగం మళ్లీ ప్రారంభమైందని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అమెరికాను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను సమర్థించారు. 2026 స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్టు పునరుద్ఘాటించారు. 'అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలి 10నెలల్లోనే నేను ఎనిమిది యుద్ధాలు ముగించా అని అన్నారు. తాను అధ్యక్షుడిగా లేకపోతే పాక్ ప్రధాని చనిపోయి ఉండేవారని ట్రంప్ నోరు జారారు.

## డీఎంకేలో చేరిన మాజీ సీఎం పన్నీర్ సెల్వం



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ, రాష్ట్ర రాజకీయాల్లో కనీవినీ ఎరుగని భారీ మార్పు చోటుచేసుకుంది. దివంగత ముఖ్యమంత్రి జయలలితకు అత్యంత నమ్మకస్తుడు, మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఏఐఏడీఎంకే మాజీ నేత పన్నీర్‌సెల్వం అధికార ద్రవిడ మున్నేట్ర కజగంలో చేరారు. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ ఉదయం చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం 'అన్న అరివాలయం' ఒక్కసారిగా సందడిగా మారింది. కొన్ని రోజులుగా జరుగుతున్న ఊహాగానాలకు బలం చేకూరుస్తూ, పన్నీర్ సెల్వం తన కుమారుడు రవీంద్రన్‌తో కలిసి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.

## ఆప్ నిజాయితీ కలిగిన పార్టీ: కేజ్రీవాల్



తాను, సిసోడియా ఇద్దరూ నిజాయితీపరులమని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పేర్కొన్నారు. కేజ్రీవాల్ రౌస్ అవెన్యూ కోర్టు తనను విడుదల చేసిన తర్వాత, కోర్టు వెలుపల ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తాను అవినీతిపరుడిని కాదని, తాను, సిసోడియా ఇద్దరం కూడా నిజాయితీ పరులమని కోర్టు వెల్లడించిందని అన్నారు. ఆప్ పార్టీ నిజాయితీ కలిగిన పార్టీ అని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా రాజకీయ కుట్ర పన్నారని మండిపడ్డారు. ఆప్ పార్టీలో ఐదుగురు అగ్రనేతలను అంతం చేయాలని బిజెపి ప్రణాళిక వేసిందని, అదే సమయంలో 'ఎప్పటికైనా సత్య విజయం సాధిస్తుంది' అని తాను ఎప్పుడూ చెబుతూనే ఉన్నానని అన్నారు. సత్యం విజయం సాధించిందని మరో ఆప్ నేత మనీష్‌సిసోడియా కోర్టు తీర్పును ప్రశంసించారు. 'సత్యమేవ జయతే'అని అన్నారు. నేడు మరోసారి, అంబేద్కర్ దార్శనిక ఆలోచన మరియు ఆయన రూపొందించిన రాజ్యాంగం పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు.

## పెత్తందారులను అరెస్టు చేయాలి



బాధితులకు రూ.కోటి పరిహారం చెల్లించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్‌లో నిరసన. కుమ్మెర ఘటనలో పెత్తందారులను అరెస్టు చేయాలని, బాధితులకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేశారు. సందర్భంగా సాగర్ మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో పెత్తందారుల ఆగడాలు పెరిగిపోయాయన్నారు. గ్రామ సర్పంచ్ తుకారాంరెడ్డిని, మిగతా నిందితులపై నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితులను ఒంటరి చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం ప్రయత్నం చేస్తుందని, ఇలాంటి ఎత్తుగడలు మానుకొవాలన్నారు.

## పరస్పర అంగీకారంతో సమస్య పరిష్కారం: అదనపు ఎస్పీకి లాయర్ పవన్ కుమార్ వినతి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహాతో నెలకొన్న వివాదం పరస్పర చర్చల ద్వారా, సౌహార్దపూర్వక వాతావరణంలో పరిష్కారమైందని హైకోర్టు న్యాయవాది ఎం. పవన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం రాత్రి జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరాని కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్య అంశాలు: సౌహార్దపూర్వక పరిష్కారం: గత నెల 21వ తేదీన సీఐ విక్రమ సింహాతో తలెత్తిన సమస్యను ఇరువురూ కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకున్నట్లు పవన్ కుమార్ స్పష్టం చేశారు. ఈ రాజీ ప్రక్రియలో ఎవరి ప్రమేయం గానీ, ఒత్తిడి గానీ లేదని ఆయన వివరించారు. అనారోగ్య సమయంలో సహకారం: తన ఆరోగ్యం బాగాలేని సమయంలో, తన అనుమతితోనే తన భార్య మధ్యవర్తిత్వం వహించి ఈ సమస్యను పరిష్కరించారని, ఈ విషయాన్ని ఇప్పటికే మీడియా ద్వారా వెల్లడించానని అదనపు ఎస్పీకి తెలియజేశారు. చర్యలు అవసరం లేదు: ఈ ఘటనకు సంబంధించి ఎవరిపైనా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని, ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని ఆయన లిఖితపూర్వకంగా కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు బార్ అసోసియేషన్ సభ్యులు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్స&హెల్పర్స్ సమస్యలు పరిస్కారం చేయకపోతే సీఎం కార్యాలయం ముట్టడిస్తాం

**కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో ఏ ఐ టి యు సి నేతలు రమేష్, మురలి, జూలేఖ, డి. శ్రీనివాసులు, బి. శ్రీనివాసులు హెచ్చరిక.**






**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,గ్రాడ్యుటీ ఇవ్వాలని, మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని,అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి నాయకులు ధనుంజయ్,మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఐ టి యు సి అనుబంధ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులే పంటలను కాపాడుకోవాలి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 27 :** రైతులు వేసుకున్న పంటలను మీరే కాపాడుకోవాలని ఎత్తిపోతల పథకం అసిస్టెంట్ ఇంజనీర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు లోని ఎత్తిపోతల పథకాన్ని ఆయన సందర్శించారు. రెండు రోజుల క్రితం ఈ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ ను ఆయిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని వెళ్లారు. ఈ సంఘటనపై ఏఈ నారాయణరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ పనిచేయకపోవడం వల్ల రైతులు వేసుకున్న పంటలు దెబ్బ తినే అవకాశం ఉందని అన్నారు. ఇందుకు రైతులందరూ సమైక్యంగా ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసుకొని పంటలను కాపాడుకోవాలని సూచించారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు ప్రభుత్వం వద్ద నిధులు లేవని అన్నారు. ఎత్తిపోత పథకం నిర్వహణ రైతులదే కాబట్టి పంటలు కాపాడుకునే విషయంలో రైతులందరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. కోయిలకుంట్ల మండలం కలుగోట్ల ప్రాంతంలోని ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ల కూడా కాపర్ వైర్ ను దొంగిలించుకుని వెళ్లారని, అక్కడ కూడా రైతులే భాగస్వామి వహించి ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసుకుని పంటలను కాపాడుకోవాలని అక్కడి రైతులకు సూచించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఏఈ నారాయణరెడ్డి వెంట టెక్నికల్ అసిస్టెంట్ సాంబశివుడు తదితరులు ఉన్నారు.

# ఘోర ఆరోపణలు -కార్యాలయంలోనే మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులు

**లోబడితే సహాయం' అంటూ మానసిక హింస.**

**ఉన్నతాధికారుల జోక్యం కోరిన బాధితురాలు.**

**పల్లె వెలుగు గడివేముల.**

నంద్యాల జిల్లాలో మరో సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. గడివేముల మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిపై అదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏపీవో వెంకటరమణ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని బాధితురాలు తీవ్ర ఆరోపణలు చేసింది. తనపై కొంతకాలంగా అనుచిత ప్రవర్తన కొనసాగుతోందని, పలు మార్గాల్లో ఒత్తిళ్లు తెస్తూ మానసికంగా వేధిస్తున్నాడని ఆమె వాపోయింది. “తన కోరికలకు లోబడితే ఉన్నతాధికారుల వద్ద సహాయం చేస్తానని సంకేతాలు ఇస్తూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు” అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. వ్యక్తిగతంగా అవమానకర



వ్యాఖ్యలు చేస్తూ కార్యాలయ వాతావరణాన్ని అసహనంగా మార్చేశాడని ఆరోపించింది.ఁఈ పరిణామాలతో కార్యాలయానికి రావడానికే భయపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. గతంలో కూడా కొంతమంది మహిళా ఉద్యోగులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారన్న చర్చ సహోద్యోగుల మధ్య సాగుతోందని సమాచారం. అయితే ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ముందుకు రాలేదని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, మహిళా ఉద్యోగులకు భద్రత



కల్పించాలని బాధితురాలు ఉన్నతాధికారులను కోరింది. ఆరోపణలపై సంబంధిత అధికారుల స్పందన తెలియాల్సి ఉంది. విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. మహిళా సంఘాలు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. మహిళా ఉద్యోగుల గౌరవం, భద్రతకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా ఉండాలని వారు హెచ్చరిస్తున్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కన్ను పడుతుంది: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారు, వాహన దొంగలు మరియు నేరగాళ్లపై నిరంతరం నిఘా ఉంచేందుకు నగరవ్యాప్తంగా భారీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. 822 కెమెరాల పహారా.. అంతా ఆటోమేటిక్! శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో ఎస్పీ పలు కీలక అంశాలను



ప్రస్తావించారు: హైటెక్ నిఘా: నగరం మొత్తం 722 మ్యాట్రిక్స్ సీసీ కెమెరాలు, మరియు మరో 100 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాల నిఘా నీడలో ఉంది. ఈ-చలానా వేటు: నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులను కెమెరాలు ఆటోమేటిక్‌గా గుర్తించి, వెంటనే ఈ-చలానా ద్వారా జరిమానాలు విధిస్తాయి. కమాండ్ కంట్రోల్ నిఘా: 24 గంటల పాటు పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి ఈ పర్యవేక్షణ కొనసాగుతుంది. వీటిపై ప్రత్యేక ఫోకస్: ప్రధానంగా కింది ఉల్లంఘనలపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు: ఆటోలను రోడ్ల మధ్యలో అడ్డదిడ్డంగా ఆపడం. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ మరియు స్నేక్ డ్రైవింగ్. సైలెన్సర్లు



తొలగించి బైక్‌లతో శబ్ద కాలుష్యం చేయడం. రెడ్ సిగ్నల్ జంపింగ్, మైనర్ డ్రైవింగ్ మరియు ట్రిపుల్ రైడింగ్. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడటం. “ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. సాంకేతికత సహాయంతో నేరాలను అదుపు చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలి. ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు.“ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్, కర్నూలు ఎస్పీ. వాహనదారులు తమ ప్రయాణాన్ని సురక్షితం చేసుకోవాలని, నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సహకార శాఖ పథకాల అమలు వేగవంతం చేయాలి

**జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలోని 56 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పి ఎ సి ఎస్)లో కంప్యూటరైజేషన్ ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సహకార అభివృద్ధి కమిటి సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా సహకార అధికారి యన్. రామాంజనేయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సహకార శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ పథకాల పురోగతి, లక్ష్యాల సాధనపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని 56 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పి ఏ సి ఎస్)లో కంప్యూటరైజేషన్ ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు కావాలన్నారు. జిల్లాకు మొత్తం 128 ఎం పి ఎఫ్ సి గోదాములు మంజూరు కాగా, అందులో 125 గోదాముల




నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు. 82 గోదాములకు నాణ్యత తనిఖీలు పూర్తయ్యాయని, 62 గోదాములను సంబంధిత సంఘాలకు అప్పగించామని, మిగిలిన 22 గోదాములు కూడా సభ్యులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన గోదాములను సభ్యులు తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే ఎరువుల పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, పి ఏ సి ఎస్ ల ద్వారా సరైన నిల్వ మరియు పంపిణీ నిర్వహణ చేపట్టాలని సూచించారు. పి ఏ సి ఎస్ లలో డ్రోన్లు కొనుగోలు చేసి రైతు సభ్యులకు అందుబాటులో ఉంచే చర్యలు



తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వంత భవనం లేని సహకార సంఘాలకు రూ. 24 లక్షల అంచనాతో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని కోరారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఔశీతీశ్రీఁం ఘుతీస్త్రవర్ +త్తీఖఅఅ హ్శీతీఖ్స్త్రవ ౯్రశ్రీఖఅ కింద కొత్త గోదాముల నిర్మాణానికి తక్షణ ప్రతిపాదనలు పంపాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు నేరుగా లబ్ధి చేకూరేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

# జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులు కు పరీక్ష సామాగ్రి ని పూర్వ విద్యార్థులు ( 1992-93)అంద చేయుట





శ్రీ పొట్టి శ్రీరాముల నెల్లూరు జిల్లా లో పొదలకూరు మండలం లో మహమ్మాదాపురం గ్రామం లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ రోజు పదవ తరగతి విద్యార్థులు పరీ క్ష వ్రాస్తున్న ఉద్దేశించి సర్వస్వతి పూజ జరిగింది. ఈ సమాధార్భంగా 1992-93 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు వాళ్ళు కలిసి ఇప్పుడు పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులు కూ పరీక్ష సామాగ్రి 80 విద్యార్థులు కూ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయలు మరియు ఉపాధ్యాయరాలు మరియు పూర్వ విద్యార్థులు బోడేద్దుల వెంకటేశ్వర్లు, మాధవిలత విద్యార్థులు పూర్వ విద్యార్థులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా బ్యాచ్ వాళ్ళు ప్రతి సంత్సరము ఇదే విధంగా విద్యార్థులు కు ఇస్తున్నాము. మాధవి లత కూడ మాట్లాడారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దించడమే లక్ష్యం- సీపీఐ

**పార్టీ కార్యకర్తలే ఉద్యమాలకు బలమైన పునాదులు.**

**నంద్యాల జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నేతల పిలుపు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ పోరాటాలను ఉధృతం చేస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు స్పష్టం చేశారు. నంద్యాల పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సిపిఐ జిల్లా సమితి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా సమితి సభ్యులు సోమన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.రామాంజనేయులు, ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ ఇటీ వల ఖమ్మం లో జరిగిన సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభ జయప్రదం కావడం, కొత్త గూడెం లో సిపిఐ స్వంతం గా మేయర్ స్థానంను దక్కించు కోవడం సిపిఐ శ్రేణులను ఉత్తేజాన్ని నింపిందని,కమ్యూనిస్ట్ దిగ్గజం తమిళ నాడు గాంధీ గా పేరు పొందిన దివంగత కామ్రేడ్ఆర్.నల్లకన్ను జీవితం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమనిఆయన ఆశయ సాధనలో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమైన పునాదులను పటిష్టం చేసి ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సాగిలపడి, దేశ సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిందని నాయకులు తీవ్రంగా విమర్శించారు.






జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షాలకు కనీస గౌరవం ఇవ్వకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వం, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి లడ్డు వంటి అంశాలను తెరపైకి తెచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెరిగిపోయిన డ్రగ్స్, మెడికల్ మాఫియా కార్యకలాపాలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ పాలనలో దళితులు, మహిళలు, మైనారిటీలపై దాడులు పెరిగాయని, శాంతిభద్రతలు క్షీణించాయని, రాష్ట్రంలో 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సందర్భంగా పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లు ఇంటి స్థలం, పక్కా ఇంటికి 4లక్షల రూపాయలు ఇస్తామన్న వాగ్దానం నేటికీ అమలు చేయకుండా రాష్ట్రంలో విలువైన వేలాది ఎకరాలను భూములను, అమరావతి రాజధాని పేరుతో మొత్తం 1లక్ష ఎకరాల భూములను సేకరించి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు చంద్రబాబు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నంద్యాల జిల్లాలో సాగు భూములను బలవంతంగా సేకరించి, పారిశ్రామికవేత్తలకు కారుచౌకగా అప్పగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్న హామీ ఏమైందని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.ఇప్పటికయినా జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని శీడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘురాం మూర్తి, రమేష్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూర్య ప్రతాప్, ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, మహానంది మండల కార్యదర్శి సామెలు, డోన్ కార్యదర్శి నారాయణ, సీనియర్ నాయకులు సంజీవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఇంటీరియర్ హంగులు.. 'ఎలైట్ అల్యూమినియం' ప్రారంభం

**ముఖ్య అతిథులుగా గౌరు వెంకట రెడ్డి, కమ్మరి పార్వతమ్మ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆధునిక జీవనశైలికి అద్దం పట్టేలా, ఇంటి ఇంటీరియర్స్‌లో సరికొత్త విప్లవాన్ని తీసుకువస్తూ కల్లూరు మండల కేంద్రంలో 'ఎలైట్ అల్యూమినియం ఇంటీరియర్స్' షోరూమ్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. రేడియో స్టేషన్ పక్కన ఏర్పాటు చేసిన ఈ నూతన షోరూమ్‌ను నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అత్యాధునిక డిజైన్లతో అబ్బురపరుస్తోంది: గౌరు వెంకట రెడ్డి ఈ సందర్భంగా గౌరు వెంకట రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు తమ ఇళ్లను అందంగా తీర్చిదిద్దుకోవడానికి ఇష్టపడుతున్నారని, అటువంటి వారికి తక్కువ ధరలో నాణ్యమైన అల్యూమినియం ఇంటీరియర్స్ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.



స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. నాణ్యతకు మారుపేరుగా నిలవాలి: కమ్మరి పార్వతమ్మ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ, వృత్తి నైపుణ్యంతో కూడిన ఇంటీరియర్ డిజైన్లను ప్రవేశపెట్టిన నిర్వాహకులను అభినందించారు. వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకుంటూ ఈ సంస్థ మరిన్ని శాఖలను విస్తరించాలని ఆకాంక్షించారు. నేతలతో కళకళలాడిన వేడుక ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. పాల్గొన్న



వారిలో: జనార్ధన్ ఆచారి (క్లస్టర్ ఇన్చార్జి) సుతారు రాఘవేంద్ర (37వ వార్డు ఇన్చార్జి) నాగేశ్వరరావు (41వ వార్డు ఇన్చార్జి) మరియు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. నిర్వాహకుల మాట: "కల్లూరు ప్రజలకు అత్యుత్తమ క్వాలిటీతో కూడిన అల్యూమినియం సెక్షన్స్, మోడ్యులర్ కిచెన్, వార్డ్ రోబ్స్ వంటి సేవలను సరసమైన ధరలకే అందిస్తాం."

# ఉచిత రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటును వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం (విధానం) కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులందరికీ ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీ, పొన్నాపురం ఎస్సీ కాలనీలో ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా ఏర్పాటు చేస్తున్న 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ల స్థాపన ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న లబ్ధిదారురాలు సమాదానమ్మ గారి నివాస గృహంపై యాక్సెస్ సోలార్ వెండర్ ద్వారా ఏర్పాటు చేసిన సోలార్



ప్లాంట్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్లాంట్ పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థ యాక్సెస్ సోలార్ వెండర్ (నంద్యాల), రోటోమాగ్ ఎనర్‌టెక్ లిమిటెడ్ (డోన్, ఆత్మకూరు) సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సంబంధిత వెండర్ ప్రతినిధులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పేద మరియు బలహీన వర్గాల ప్రజలకు విద్యుత్ వ్యయభారం గణనీయంగా తగ్గడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వినియోగం పెరిగి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ సుధాకర్, ఈఈ (ఆపరేషన్) నంద్యాల, ఈఈ ఎంఆర్‌టిం నంద్యాల, డీఈఈ డిస్ట్రిబ్యూషన్ నంద్యాల, డీఈఈ టీఆర్ఈ నంద్యాల, డీఈఈ కన్స్ట్రక్షన్ నంద్యాల, ఏఈ డి2 నంద్యాల మరియు ఓ అండ్ ఎం సిబ్బంది పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామికి వెండి ఆభరణాలు బహుకరణ

**ఆలమూరు :**

మండలంలోని పెదపళ్లలో వేంచేసియున్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామికి వెండి ఆభరణాలను గ్రామానికి చెందిన బలుసు కృష్ణ కిషోర్, శశిలక్ష్మి దంపతులు గురువారం బహుకరించారు. రూ. 5.20లక్షల విలువ గల 1.700కిలోల బరువు గల స్వామి వారి వక్షస్థలం, పాదాలు, జంధ్యం, స్వామి అమ్మవార్లకు నామాలను అందజేశారు. ఈ వెండి ఆభరణాలకు ఆలయ అర్చకులు పెదపూడి సత్యనారాయణ ఆచార్యులు బృందం ప్రత్యేక పూజలు, సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం బలుసు ృకృష్ణ కిషోర్, శశిలక్ష్మి అందించిన ఈ ఆభరణాలను స్వామి అమ్మవార్లకు అలంకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వెండి ఆభరణాలను బహుకరించిన ృకృష్ణ కిషోర్, శశిలక్ష్మీ దంపతులను పలువురు గ్రామపెద్దలు అభినందించారు.



# అయేషా మీరా హత్య కేసులో సుప్రీమ్ తీర్పు పునరాలోచన చేయాలి

**హత్యాచారం హత్య కేసులో అమ్మాయి కి న్యాయం చేయాలి**

**సమత సైనిక్ దళ్‌దరంగయ్య**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 27**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007 డిసెంబర్ 7న జరిగిన అయేషా మీరా హత్య కేసు యావత్ రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఈ కేసులో సుప్రీం తీర్పును పునరాలోచన చేయాలని సమతా సైనిక్ దళ్ అధికార రాష్ట్ర ప్రతినిధి రంగయ్య తెలిపారు. దాదాపు పందుమ్మిది సంవత్సరాలు సుదీర్ఘ వాదనల మేరకు న్యాయం చేయకుండా అమ్మాయి అవశేషాలను ఖననం చేయండి అని డేటును సుప్రీం ప్రకటించటం చాలా బాధాకరమని దురదృష్టకరం అని తెలిపారు. సిబిఐ నుంచి హైకోర్టు సుప్రీంకోర్టు లలో కూడా అమ్మాయికి న్యాయం జరగకపోతే సామాన్య ప్రజలు న్యాయస్థానాలపై నమ్మకం కోల్పోవలసి వస్తుంది అని తెలిపారు. ఎన్డీఏ కూటమిలో సుప్రీం పావుగా మారిందా???అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై ఎందుకు న్యాయం జరగడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితులను ఒక ప్రజా ప్రతినిధి కుమారుడి పేరును స్వయాన తల్లిదండ్రులు సుప్రీం కు తెలిపిన పోలీసులు కనీస విచారణ కూడా చేయకపోవడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హత్యాచారం ఆపై హత్యగావించబడిన పదిహేడు ఏళ్ల అమ్మాయికి న్యాయం చేయని చట్టాలను తగలబెట్టడని రంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక అమ్మాయి మీద జరిగిన హత్య హత్యాచారం గా కాదని న్యాయదేవత సాక్షిగా సుప్రీం లాంటి అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేయడం లో విఫలం అని ఆయన విమర్శించారు. దళితుడైన సత్యంబాబును ప్రధాన ముద్దాయి అంటూ ఎనిమిది సంవత్సరాలు యావజ్జీవ శిక్షను విధిస్తూ ఇప్పుడు ఆధారాలు లేవంటూ ఆయన విడుదల చేయటం న్యాయస్థానాలపై ప్రజలకు ఉండే నమ్మకాన్ని పూర్తిగా కోల్పోతున్నారని ఆయన తెలిపారు. హత్యలు హత్యాచారాలు మానభంగాలు గావించబడ్డ దళిత ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ వర్గాలకు చట్టాలు వర్తించవా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా అయేషా మీరా హత్య కేసులో తీర్పును సుప్రీమ్ పునరాలోచన చేయాలని తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమం లో పెద్దలు పూజారి నాగప్ప రాజోలుప్ప పరమేష్ రాము గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల పట్టణ ఫ్యాక్టరీ మరియు వివిధ రకాల వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్సులు గడువు పూర్తి

**బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్**

**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 27 ):--**



బేతంచెర్ల పట్టణంలోని 2026-2027 సంవత్సరం నకు చెల్లించవలసిన ట్రేడ్ లైసెన్సులు ఈ నెల అనగా 28-02-2026 తేదీ చివరి రోజు కనుక ఫ్యాక్టరీ, వ్యాపారస్తులు వివిధ రకాల వ్యాపారస్తులు గమనించి తప్పక చెల్లించి తగు రసీదు మరియు లైసెన్సు ధ్రువీకరణ పత్రం పొందవలదినగా నగర పంచాయతీ కమిషనర్ తెలిపారు . లేని యెడల తదుపరి మార్చి-1 వ తేదీ నుండి 25%, ఏప్రిల్ నెల నుండి 50% ప్రకారం అపరాధ రుసుముతో చెల్లించవలసి యుండును ప్రకటనలో తెలిపారు.

# లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం





**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 27):--**

బేతంచెర్ల మండలం ఆర్.ఎస్ రంగాపురం గ్రామం శివారులో వెలసిన శ్రీ మద్దులేటి లక్ష్మీనరసింహ దేవస్థానము నందు శుక్రవారం నాడు ఫాల్గుణ మాస శుద్ధ ఏకాదశి మరియు మృగాశిరా నక్షత్ర శివ కేశవుల కలయిక ఉన్న పర్వ దినమును పురస్కరించుకొని శ్రీ మద్దులేటీ లక్ష్మీ నారా నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవమును,బేతంచెర్ల పట్టణ వాస్తవ్యులు లక్ష్మి రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానము వేద పండితులు, అర్చకులతో శాస్త్రోత్తంగా పూజలు నిర్వహించి, శ్రీ స్వామి, అమ్మవారి కళ్యాణం జరిపించడం జరిగింది. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఉపకమీషనర్& దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజ నేయులు,దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ఏర్పాటు



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నిర్వహించారు. నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 08 మంది పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీ కి తెలియచేసినారు. సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

# ప్రత్యేక ఓటర్ల నమోదు మరియు ఓటర్ల మ్యాపింగ్ కోసం స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహణ

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 2002 ఓటర్లను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం సూచనల మేరకు, ఓటర్ల సంతానం వివరాలతో సహా మ్యాపింగ్ ప్రక్రియను సమయానుకూలంగా పూర్తి చేయాలని, బి ఎల్ ఓ యాప్‌లో అందుబాటులో ఉన్న నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ నేపథ్యంలో మ్యాపింగ్ పురోగతిని వేగవంతం చేయడానికి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎలక్షన్ డీటీలు, బీఎల్‌ఓ సూపర్వైజర్లు మరియు బీఎల్‌ఓలు ఓటర్ల మ్యాపింగ్ పురోగతిని సమీక్షించి, 2026 మార్చి 15 నాటికి గరిష్ఠ శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించామన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో క్రింది తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. 28 ఫిబ్రవరి 2026 (శనివారం) 1 మార్చి 2026 (ఆదివారం) 7 మార్చి 2026 (శనివారం) 8 మార్చి 2026 (ఆదివారం) ప్రత్యేక శిబిరాల సమయంలో ఓటర్లు తమ వివరాలను సరిచేసుకోవడం, సంతానం వివరాలను నమోదు చేయడం, పేరు చేర్పు/తొలగింపు/సవరణలకు సంబంధించిన అభ్యర్థనలు సమర్పించుకోవడం వంటి సేవలను పొందవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితా శుద్ధి మరియు మ్యాపింగ్ ప్రక్రియలో సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు.

# అమరావతి నగర్ మరో సిసి రోడ్డు వెల్లాల లలితమ్మ

**ఆదోని (:పల్లె వెలుగు):**



ఆదోని మున్సిపాలిటీ 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో పరిధిలో 8 లక్షల రూపాయల ఖర్చుతో మరో కొత్త సిసి రోడ్డును వేయడానికి కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ మేము ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి నమ్మి పార్టీ మారినప్పుడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారని అయిన మేము ధైర్యం కోల్పోకుండా పట్టుదలతో వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని ఇందుకు నిదర్శనం ఇప్పటికే 32 లక్షల రూపాయల ఖర్చుతో మూడు రోడ్లు పూర్తి చేయడం జరిగిందని అలాగే 52 లక్షల రూపాయల ఖర్చుతో డ్రైనేజీ పనులు ప్రారంభించి పనులు కొనసాగుతున్నాయని ఇవన్నీ కూడా మేము నమ్మి ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి వెంట నడవడం వల్లనే సాధ్యం అవుతున్నాయని, చాలా త్వరలోనే మరి కొన్ని కొత్త పనులు ప్రారంభిస్తామని లలితమ్మ తెలిపారు.మమ్మల్ని మాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు,ఈ వార్డుకు ఎంత చేసినా ఈ వార్డు ప్రజల ఋణం తీర్చుకోలేమని లలితమ్మ తెలియచేశారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ,పరుశురాం, బాషా, అశోక్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు..

# ఎద్దుల బండి గిరికే పోటీలను ప్రారంభించిన -టీడీపీ నాయకులు

**మాత కోటేశ్వరమ్మ దేవర**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 27**





నందవరం మండల పరిధిలోని మాచపురం గ్రామంలో శ్రీమాతా కోటేశ్వరమ్మ దేవర సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఖాసిం వలి ఆధ్వర్యంలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఎద్దుల బండి గిరికే (పరుగు) పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ హాజరైనారు. మండల కన్వీనర్ కాసిం వలి మాజీ జడ్పిటిసి పుష్పవతి, పూలచింత బండే గురువు స్వామి ముఖ్య నాయకులు జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టూ పక్కల ఉన్న మండలాలు వివిధ గ్రామాలు పోటీలో పాల్గొన్నారు. తెలుగువారి సంప్రదాయమైన ఎద్దుల బండి పోటీలు కేవలం వినోదం మాత్రమే కాదు, మన రైతు బిడ్డల పౌరుషానికి, పట్టుదలకు నిదర్శనం. యువతకు మన క్రీడలపై అవగాహన పెంచేందుకే ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడేసాబ్ వలి, డీలర్ రెమాన్ భాష సత్తిరెడ్డి, నది కైరవాడి వీరేష్, రామకృష్ణ రెడ్డి, మిట్ట సోమల గూడూర్ వీరేష్, పరశురాముడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మానికి మూలం గోవు గో సంపదను కోపాడుకోవాలి







**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**-ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**అవుకు. ఫిబ్రవరి 27 (పల్లె వెలుగు ):**

ధర్మానికి మూలమైన గోవును, గోసంపదను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, ఇది వ్యక్తి బాధ్యత కాదు, సమిష్టి బాధ్యత అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అవుకు మండలం, కొండమనాయుని పల్లె గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులపాటు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులందరికీ గ్రామ భక్తసమాజం మహాప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో వై.వి. శివారెడ్డి, ఆకుల విశ్వనాధరెడ్డి, ఆకుల నాగిరెడ్డి, బోర్వెల్ శివారెడ్డి, నలుబోలు మల్లారెడ్డి, బోయ జయమ్మ, మోహనరెడ్డి, ఎద్దుల సుబ్బ రాయుడు, గొల్ల వెంకటప్ప, చాకలి కొత్తన్న, గొల్ల శివరాం, పూజారి గురువయ్య, యల్లాల నాగలక్ష్మి, కోనేటి సుబ్బమ్మ, బోయ శేషమ్మ, మంగలి వెంకటప్ప, యర్రగొల్ల రాజశేఖర్, బోయ దస్తగిరి, ఆకుల లక్ష్మి దేవమ్మ, ఆదిలక్ష్మి, మారేమడుగుల లక్ష్మిదేవి, యర్రగొల్ల లక్ష్మిదేవి, ఆకుల పుల్లారెడ్డి, రామాపురం శివారెడ్డి,ఎన్. నారాయణ రెడ్డి, జూనూతల నాగేంద్రుడు, సిద్దయ్య, రామసుబ్బన్నతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తాదులందరికీ హైదరాబాదులో ఉంటున్న బోయ షేక్షావలి అన్నప్రసాదానికి సహకరించారు.

# సాగులో 'సూర్యోదయం': ప్రకృతి వ్యవసాయంతో లక్షల లాభాలు

**పల్లె వెలుగు -ప్యాపిలి**





నేలతల్లిని నమ్ముకుంటే నష్టం రాదని, ప్రకృతితో కలిసి సాగితేనే ఆరోగ్యం మరియు ఆదాయం లభిస్తాయని నిరూపిస్తున్నారు ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామానికి చెందిన ఒక సామాన్య రైతు. రసాయన ఎరువుల ఖర్చులతో కుదేలవుతున్న రైతులకు 'ప్రకృతి సాగు' ప్రాణవాయువులా మారుతుందని ప్యాపిలి మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన పి. సూర్య నారాయణ తన విజయగాథతో చాటిచెబుతున్నారు. చేదు అనుభవం నుంచి సాగు ప్రయోగం వరకు.. 2011 నుండి 2015 వరకు సూర్య నారాయణ రసాయన పద్ధతిలో వ్యవసాయం చేశారు. పెట్టుబడి పెరగడం, దిగుబడి తగ్గడం, దానికి తోడు కుటుంబంలో అనారోగ్య సమస్యలు ఆయనను కలచివేశాయి. ఆ సమయంలో యంసీఆర్‌పీ జయరామిరెడ్డి మార్గదర్శకత్వంలో ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు. కేవలం 20 సెంట్ల మల్లె తోటలో ద్రవ జీవామృతాన్ని ఉపయోగించి ప్రారంభించిన ప్రయోగం, నేడు ఆయన జీవితాన్ని మార్చేసింది. పూల సాగులో 'పుష్కలమైన' లాభాలు. ప్రకృతి పద్ధతిలో పండించిన మల్లెలు ఎక్కువ కాలం తాజాగా ఉండటం గమనించిన సూర్య నారాయణ, తన సాగును 2.20 ఎకరాలకు విస్తరించారు. పెట్టుబడి 3 లక్షలు3 ఏళ్లలో..ఆదాయం10 లక్షలు..నికర లాభం 7 లక్షలు నీమాస్త్రం, దశపర్ణి కషాయం వంటి ప్రకృతి సిద్ధ ద్రావణాలను వాడటం వల్ల పురుగుల ఉధృతి తగ్గి నాణ్యమైన దిగుబడి వచ్చినట్లు ఆయన తెలిపారు. పీఎండీఎస్ విధానంతో వినూత్న సాగు ప్రస్తుతం ఆయన తన 1.2 ఎకరాల ఎర్ర నేలలో పీఎండీఎస్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ప్రధాన పంట వేరుశెనగ అంతర పంటలు కంది, అలసంద, టమోటా రక్షణ సరిహద్దు పంటలుగా జొన్న, మొక్కజొన్న. విత్తన శుద్ధికి బీజామృతం, భూసారానికి ఘన జీవామృతం వాడుతూ కేవలం ₹20,000 పెట్టుబడితో ₹1,16,000 నికర లాభాన్ని ఆర్జించారు. అంటే పెట్టిన ప్రతి రూపాయికి 6.3 రెట్ల లాభం రావడం విశేషం. నందీశ్వర బయో-ఇన్‌పుట్ సెంటర్: తోటి రైతులకు ఆసరా తాను లాభపడటమే కాకుండా, తోటి రైతులకు ప్రకృతి సిద్ధ ఎరువులు, కషాయాలు అందించేందుకు లక్ష రూపాయల వ్యయంతో 'నందీశ్వర బయో-ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఆయన స్ఫూర్తితో గ్రామంలో మరో 10 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం బాట పట్టారు. 2021లో ప్రభుత్వం నుండి ఉత్తమ రైతు అవార్డు అందుకున్న సూర్య నారాయణ.. "బావితరాలకు విషరహిత భూమిని అందించడమే రైతు నిజమైన సంపద" అని గర్వంగా చెబుతున్నారు.

# రానున్నది రాజన్న స్వర్ణ యుగమే -శశికళ కృష్ణమోహన్







**జగనన్న సారథ్యంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**

**వైకాపా రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆలూరు నియోజకవర్గానికి చెందిన వైకాపా నేత, వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు, అనంతరం ఆమె ప్రస్తుత ఆలూరు నియోజకవర్గ రాజకీయ వ్యవహారాలపై చర్చించినట్లు సమాచారం, అలాగే కూటమి ప్రభుత్వంలో వైకాపా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను జగన్మోహన్ రెడ్డికి వివరించిన శశికళ కృష్ణమోహన్, రానున్నది రాజన్న రాజ్యమేనని జగన్మోహన్ రెడ్డి ఆమెకు తెలియజేసినట్లు సమాచారం, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని ఆమెకు జగన్ నూతన ఉత్తేజాన్ని నింపినట్లు తెలుస్తుంది, అనంతరం వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ మాట్లాడుతూ రానున్నది రాజన్న స్వర్ణ యుగమేనని, 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అహర్నిశలు పార్టీ కోసం పనిచేస్తానని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలియజేశారు,మర్యాదపూర్వకంగానే కుటుంబ సమేతంగా ఆమె జగన్మోహన్ రెడ్డిని కలిసినట్లు విలేకరులకు తెలియజేశారు.

# ఉపాధిపై అపోహలు వద్దు -ఏపీవో డాక్టర్ వసుధారెడ్డి





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 27:

వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్ గార్ పథకంపై ప్రజలు ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని ఆ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వసుధారెడ్డి అన్నారు. ఈ పథకం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను ఎంపీడీవో గాయత్రి తో కలిసి శుక్రవారం సాయంత్రం శ్రామికులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం ఏప్రిల్ ఒకటి నుండి వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్ గార్ మరియు అజీవిక మిషన్ ( గ్రామీణ) చట్టం 2025 గా మార్పు చెందుతుందని అన్నారు. ఈ పథకంలో గ్రామీణ పేద కుటుంబాలకు ఒక ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యం లేని శ్రామికులకు 125 రోజుల పని దినాలను కల్పించబోతున్నారని అన్నారు. 2025లో చేసిన ఉపాధి హామీ చట్టము సవరించి 2047 లక్ష్యాలకు అనుగుణంగా ఆధునిక రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. 125 రోజుల పని దినాలను కల్పించడంతోపాటు నీటి భద్రత, గ్రామీణ మౌలిక సదుపాయాలు, జీవనోపాధికి సంబంధించిన మౌలిక సదుపాయాలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనే ప్రత్యేక పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం జరిగిందన్నారు. సృష్టించిన అన్ని ఆస్తులు వికసిత్ భారత గ్రామీణ పోర్టల్ నందు కనపడుతాయని వీటిని ఎవరైనా వీక్షించవచ్చునని అన్నారు. నిర్ణీత సమయంలో వేతనాలు చెల్లింపు పని కల్పించని యెడల నిరుద్యోగ భృతి పై చెల్లింపు ప్రభుత్వ నిర్ణయం ప్రకారం వ్యవసాయ సీజన్లో రైతులకు శ్రామికులకు అందుబాటులో ఉండే విధంగా 60 రోజుల విరామం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆ సీజన్లో ఉపాధి పనులను పెట్టకూడదని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని అన్నారు. అజీవిక మిషన్ గ్రామీణ చట్టం ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన పెంచేలా ఆరువారాలపాటు ప్రజా చైతన్య కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఫిబ్రవరి నెల 27 నుండి మార్చి 25 వరకు జరిగే చైతన్య కార్యక్రమాలలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామ స్థాయిలో సామూహిక ప్రతిజ్ఞలు, రచ్చబండపై గ్రామస్థాయి సమావేశాలు, కొత్త చట్టంపై ప్రజా ప్రతినిధులతో చర్చా కార్యక్రమాలను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని అన్నారు. అనంతరం శ్రామికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. 125 రోజుల పని దినాలకు సంబంధించి కార్య చరణ ప్రణాళికకు సంబంధించిన కరపత్రాలను శ్రామికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి,ఏపీవో డాక్టర్ వసుధారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమేష్ నాయుడు,టెక్నికల్ అసిస్టెంట్ రోజా రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు తో పాటు శ్రామికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన ఆటో డ్రైవర్ మధు కుటుంబాన్ని, గాయాలపాలైన మహిళల ను ప్రభుత్వం ఆదుకోవాలి

**బేతంచెర్ల నగర పంచాయతీ లో కూలీలకు ఉపాధి పనులు కల్పించి ప్రమాదాలను నివారించాలి.**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం.మధు శేఖర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. లంక సుబ్బరాయుడు.**

బేతంచెర్ల పల్లెవెలుగు( ఫిబ్రవరి 27):-




బేతంచెర్ల నగర పంచాయతీ అయినందువలన దాదాపు రెండువేల మంది కీ పైగా ఉపాధి కూలీలు ఉపాధి లేక ఇతర మండలాలైన ఓర్వకల్లు, బనగానపల్లి, పాణ్యం, అవుకు, కోవెలకుంట్ల తదితర మండలాలలో కూలి పనులు చేయడానికి మహిళలు అధిక సంఖ్యలో ఆటో, బొలెరో వాహనాలలో వలస వెళ్లి చామంతి పూలు, ఎండుమిర్చి, పత్తి, పనులు చేసుకొని తిరిగి సాయంత్రానికి ఇంటికి వచ్చే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఈరోజు జరిగిన ఆటో ప్రమాదం అందుకు సంబంధించినదే అని బేతంచర్ల నగర పంచాయతీలో ఉపాధి పనులు కల్పించి ఉంటే ఆటో ప్రమాదంలో మహిళ లకు తీవ్ర గాయాలు కావడం ఆటో డ్రైవరు బలపాలపల్లి మధు మరణించేవాడు కాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం. మధు శేఖర్, సీనియర్ నాయకులు లంకా సుబ్బారాయుడు, వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బేతంచెర్ల నగర పంచాయతీ కాక మునుపు బేతంచెర్ల పట్టణంలో దాదాపు 3 వేల మంది, మరియు బుగ్గానీ పల్లి గ్రామం లో వెయ్యి మందికి పైగా ఉపాధి పనులు చేసుకొని కుటుంబాలను పోషించుకునేవారు. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వం బేతంచెర్ల మరియు బుగ్గానీ పల్లి గ్రామాన్ని కలుపుకొని నగర పంచాయతీ చేసినందున బేతంచెర్ల, బుగ్గానీపల్లి లో దాదాపు నాలుగు వేల మందికి పైగా ఉపాధి కోల్పోయారు. కూలి పనులు చేసుకొని కుటుంబాలను పోషించుకునే మహిళా కూలీలకు ఉపాధి దొరకక ఇతర మండలాలకు 300 ,200 రూపాయల కూలి కొరకు వెళ్లి నిత్యం ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదమని తెలిసినా ఆటో సామర్థ్యానికి మించి ప్రయాణం చేసి పని చేసుకుని తిరిగి వచ్చే పరిస్థితి ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి వి బి జి రామ్ జి పథకానికి ప్రవేశపెట్టి పోరాడి సాధించుకున్న ఉపాధి చట్టాన్ని రద్దు చేసిందని అన్నారు. ఈ వి బి జి రామ్ జి పథకంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం 40% అలాగే కేంద్ర ప్రభుత్వం 60% కలిపి ఉపాధి పనులు జరిపించే విధంగా చట్టం చేయడం దారుణం అన్నారు. గతంలో 10% రాష్ట్ర ప్రభుత్వం 90% కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఉపాధి వేతనాలు చెల్లించే పరిస్థితి ఉండేది. వి బి జి రామ్ జి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 40% పనులకు వేతనాలు చెల్లిస్తూనే గాని కేంద్ర ప్రభుత్వం మిగతా 60 శాతం అమలు చేస్తామని చట్టం చేయడం చాలా దుర్మార్గమని వారన్నారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు ఆలోచించి నగర పంచాయతీలో ఉపాధి కూలీలకు పనులు కల్పించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జీ వేణుగోపాల్, జె శ్రీనివాసులు, మధు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు




**పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**

**బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఎన్‌కోర్డ్ ( ఎన్ సి ఓ ఆర్ డి) జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగంపై ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా అనే అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఎక్సైజ్, పోలీస్, విద్యాశాఖల సమన్వయంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. యువతను రక్షించేందుకు తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్య కమిటీలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నాటు సారా తయారీ జరుగుతున్న చెంచు తాండాలు మరియు మారుమూల గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి, ఆ కుటుంబాలను నాటు సారా తయారీ నుండి పూర్తిగా విముక్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా నందికొట్కూరు మండలంలోని షికారు కాలనీ వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించి అక్రమ మద్యం తయారీని పూర్తిగా నివారించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను ఇతర ప్రాంతాలకు తరలించే అంశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా దిగుమతి అవుతున్న గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతోందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మత్తు పదార్థాల విక్రయాలపై దాడులు కొనసాగిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాలు లభ్యమవుతున్న ప్రదేశాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యాసంస్థల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని కళాశాల యాజమాన్యాలకు సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ యుగంధర్ బాబు, ఎక్సైజ్, పోలీస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీఈవో, ఐసిడిఎస్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.35.05 లక్షలు







మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రంలో 27 రోజులకు గానూ భక్తులు సమర్పించిన హుండీ కానుకలను శుక్రవారం లెక్కించారు. దేవస్థానానికి మొత్తం రూ.35,05,573 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రధాన ఆలయాల ద్వారా రూ.34,64,108 అన్నప్రసాదం హుండీ ద్వారా రూ.24,640, గోసంరక్షణకు రూ.16,825 వేలు లభించినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా యూఎస్ఏ-1డాలర్-2 వచ్చిందన్నారు.కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఎస్ .మోహన్, ఆలయ ఏఈవో మధు, అధికారులు, సిబ్బంది, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన నగరపంచాయితీ చైర్మెన్ సి హెచ్ చలం రెడ్డి



బేతంచెర్ల పల్లెవెలుగు (ఫిబ్రవరి 24):--

బేతంచర్ల పట్టణంలోని సంజీవ్ నగర్ కాలనీ చెందిన వైసీపీ కార్యకర్త నాయిని రంగస్వామి కాలికి ఇన్ఫెక్షన్ అయి ఇబ్బంది పడుతున్న అతనికి. నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. శుక్రవారం వారి ఇంటి దగ్గరికి వెళ్లి వైసిపి నాయకులు చేతుల మీదుగా రంగస్వామికి అందించారు. కార్యక్రమంలో సంజీవ్ నగర్ వైసిపి నాయకులు తలారి రామనాయుడు, నిరంజన్, ఎర్రగుంట్ల రాజు, చౌడప్ప, నాగరాజు, ఆనంద్, ప్రభాకర్ రెడ్డి, లోడింగ్ ఎర్రమల, రంగనాయకులు, యాదవుల మద్దిలేటి, యాదరాల శీను, ఉరుకుందు, తదితరులు పాల్గొన్నారు.

# పొరపాటున ఒడిశా చేరుకున్న బెంగాల్ 'సర్' అధికారులు.. చితక్కొట్టిన గ్రామస్తులు



ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ నిర్వహించే పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇద్దరు ఎన్నికల అధికారులు పొరపాటున తమ వాహనంలో ఒడిశాలోకి ప్రవేశించారు. అయితే పిల్లల దొంగలుగా అనుమానించిన గ్రామస్తులు వారిని చితక్కొట్టారు. ఈ నేపథ్యంలో 72 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పశ్చిమ బెంగాల్‌లోని నయాగ్రామ్ వైపు వాహనంలో వెళ్తున్న ఇద్దరు 'సర్' అధికారులు పొరపాటున ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలోకి ప్రవేశించారు. కాగా, పిల్లలను కిడ్నాప్ చేసే వారిగా ఆ జిల్లాలోని గ్రామస్తులు అనుమానించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులను నిర్బంధించారు. వారిపై గుంపుగా దాడి చేసి కొట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి చేరుకున్నారు. ఎన్నికల అధికారులను విడిపించి కాపాడారు. మరోవైపు ఈ సంఘటనపై రెండు వేర్వేరు కేసులను పోలీసులు నమోదు చేశారు. 20 మంది మహిళలతో సహా 72 మందిని అరెస్ట్ చేశారు. అయితే వ్యక్తులపై అనుమానం కలిగితే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ అధికారి సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు.

## దొంగిలించిన సొత్తులో కొంత తిరిగిచ్చిన దొంగలు



**కారేపల్లి, ఫిబ్రవరి 27 :**

కారేపల్లి మండలంలోని చిమ్నా తండాలో బుధవారం చోరీ జరిగింది. గురువారం రాత్రి దొంగిలించిన సొత్తులో కొంత ఇంటి ముందు ప్రత్యక్షమైంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత కమలాపురం పంచాయతీ పరిధిలోని తండాకు చెందిన గుగులోత్ వీరు.. కారేపల్లి మండలంలోని చిమ్నా తండాలో బుధవారం చోరీ జరిగింది. గురువారం రాత్రి దొంగిలించిన సొత్తులో కొంత ఇంటి ముందు ప్రత్యక్షమైంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత కమలాపురం పంచాయతీ పరిధిలోని తండాకు చెందిన గుగులోత్ వీరు అనారోగ్యంగా ఉండడంతో భార్యతో కలిసి ఖమ్మం ఆస్పత్రికి వెళ్లారు. కుమారుడు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యాడు. పరీక్షకు వెళ్లిన కొడుకు వస్తాడని ఇంటి తాళంచెవి బయట సీక్రెట్ ప్లేస్ లో పెట్టి వెళ్లారు. ఇంట్లోకి చొరబడ్డ దొంగలు తాళం తీసి సొత్తును ఎత్తుకెళ్లి అనుమానం రాకుండా తాళంచెవిని అదే చోట పెట్టి వెళ్లారు. రాత్రి ఇంటికి వచ్చిన వీరు బీరువా తీసి చూడగా అందులో ఉన్న నగదు, బంగారం చోరీకి గురైంది. తులం చెవి దిద్దులు, మూడు తులాల బంగారు గొలుసు, 30 తులాల వెండి, లక్షల నగదు దొంగలు ఎత్తుకెళ్లారని బాధితుడు కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ గోపి కేసు నమోదు చేసి గురువారం రాత్రి క్లూస్ టీం తో సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు. పోలీసులు వెళ్లిన తర్వాత అర్ధరాత్రి వేళ ఓ కవర్‌లో తులం బంగారు చెవి దిద్దులు, 30 తులాల వెండి, పదివేల నగదు కవర్‌లో పెట్టి దొంగలు వదిలి వెళ్లారు. పోయిన బంగారంలో మరో మూడు తులాల బంగారు గొలుసు, నగదు రికవరీ కావాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.?

## నల్లగొండ ఎన్జీ కళాశాల విద్యార్థులు హెచ్‌సీయూ సందర్శన




**రామగిరి, ఫిబ్రవరి 27 :**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ఫీల్డ్ విజిట్ లో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని సందర్శించడం జరిగింది. యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ నందు జరుగుతున్నటువంటి.. నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ఫీల్డ్ విజిట్ లో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని సందర్శించడం జరిగింది. యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ నందు జరుగుతున్నటువంటి శాస్త్ర పరిశోధన ప్రయోగశాలలను డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో సందర్శించి అవగాహనను ఏర్పరచుకున్నారు. ప్రొఫెసర్ మనోజ్ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ భౌతిక శాస్త్రాన్ని పరిశీలన దుక్కోణంలో చూసినప్పుడు పరిపక్వతను సాధించవచ్చు అన్నారు. యూనివర్సిటీలో ఉన్నటువంటి అతి పెద్ద గ్రంథాలయాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో తాము కూడా ఈ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ కోసం ప్రయత్నిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజిక్స్ హెచ్‌ఓడీ ఎం.శ్రీనివాస్ రెడ్డి, లెక్చరర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ వి.వెంకటేశం, మన్నెం వెంకటయ్య, శశికళ పాల్గొన్నారు.

## అక్షరాంధ్రతో సంపూర్ణ అక్షరాస్యత

**అక్షరాంధ్ర మెటీరియల్ అందిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్ పెంచలయ్య**



**ముమ్మిడివరం (పల్లె వెలుగు):**

సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు ”అక్షరాంధ్ర కార్యక్రమం” దోహదం చేస్తుందని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి పెంచలయ్య పేర్కొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం సమావేశపు హాలు నందు శుక్రవారం మెప్మా సిటీ మిషన్ మేనేజర్ యస్.భాస్కర్ ఆధ్యర్యంలో అక్షరాంధ్ర వాలంటీర్ టీచర్ల శిక్షణా కార్యక్రమానికి పెంచలయ్య ముఖ్య అతిథి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్లమ్ ఏరియాలలోని నిరక్షరాస్యులకు సులభరీతిలో బోధన చేసి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు, వాలంటీర్లు శిక్షణా ద్వారా పొందిన పరిజ్ఞానాన్ని వినియోగించి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని సూచించారు. రామకృష్ణ ప్రసాద్, ఎఇ కె.శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజర్ దేవకీదేవి, ఆర్‌పిలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత, గిరిజన అధికారుల ఆత్మగౌరవం కూటమి ప్రభుత్వానికి అవసరం లేదా

**ఐపీఎస్ అధికారి ముడావత్ సునీల్ నాయక్ సునీల్ కుమార్ ఐపీఎస్ పై రాజకీయ వేధింపులు ఆపాలి వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నరసరావుపేట గడియారం స్తంభం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వడిత్యా శంకర్ నాయక్ గారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఐపీఎస్ అధికారి ముడావత్ సునీల్ నాయక్ ని రఘురామ కృష్ణరాజు సంబంధిత కేసులో రాజకీయ కుట్రతో ఇరికిస్తున్నారని ఆయన ఆరోపించారు. వ్యవస్థల దుర్వినియోగంపై ఆగ్రహం. ఒక గౌరవప్రదమైన ఐపీఎస్ అధికారిని ఫోన్ ద్వారా ఒత్తిడి చేసి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు మాజీ సీఐడీ చీఫ్ పి.వి. సునీల్ కుమార్ పేర్లు చెప్పాలని డిమాండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే నిందితుడిగా మారుస్తానని బెదిరించడం రాజకీయ బ్లాక్‌మెయిలింగ్ కాదా? అని ప్రశ్నించారు. కింది స్థాయి వర్గాల అధికారులపై కక్షసాధింపా? బడుగు, బలహీన వర్గాల నుంచి కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్న అధికారులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ప్రభుత్వం తప్పు సంకేతం ఇస్తోందని తెలిపారు. గిరిజన, దళిత అధికారులు ఉన్నత పదవుల్లో ఉండటం కొందరికి అసహనంగా మారిందా? అని నిలదీశారు. నిష్పక్షపాత విచారణ డిమాండ్. ప్రత్యక్ష సంబంధం లేని కేసులో సునీల్ నాయక్ ని ఇరికించడం వెనుక ఉన్న అదృశ్య హస్తాలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. చట్టం స్వతంత్రంగా పనిచేయాలని, అధికార పార్టీ ఒత్తిళ్లకు లోబడకూడదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్త ఉద్యమ హెచ్చరిక. దళిత, గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బతింటే రాష్ట్రవ్యాప్తంగా తండాలు, కాలనీల నుంచి నిరసన జ్వాలలు ఎగిసిపడతాయని హెచ్చరించారు. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకోకపోతే సచివాలయ ముట్టడికి సిద్ధమవుతామని ప్రకటించారు. ముఖ్యమంత్రి కి సూటి ప్రశ్నలు. కూటమి ప్రభుత్వంలో వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమా? అధికారులను రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం ప్రజాస్వామ్యమా? నిజాయితీగా విధులు నిర్వహించే గిరిజన అధికారులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? రాజ్యాంగ రక్షణల ఉల్లంఘన భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 311 ప్రకారం సివిల్ సర్వెంట్లకు ఉన్న రక్షణలను




తుంగలో తొక్కుతూ, రాజకీయ కక్షలకు అధికారులను బలిపీఠం ఎక్కించడం అత్యంత హేయమని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ వ్యవస్థల పతనానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఈ అంశంపై గౌరవ రాష్ట్రపతి , జాతీయ ఎస్టీ కమిషన్ మరియు మానవ హక్కుల కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని నిష్పక్షపాత విచారణకు ఆదేశించాలని వడిత్యా శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. “గిరిజన బిడ్డల ఆత్మగౌరవం మా ప్రాణం. ఒక నిజాయితీ అధికారిపై అక్రమ కేసులు బనాయించడం ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతాం” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుదలా బాబు రావు కే ప్రకాష్ ఇస్లావత్ హనుమంతు నాయక్ కె రవీంద్ర వివిధ గిరిజన దళిత బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు మహర్షి స్కూల్ ఘన వీడ్కోలు

**పాటలు, నృత్యాలు, స్కిట్లతో అలరించిన విద్యార్థులు**

**పోరుమామిళ్ల,ఫిబ్రవరి 27( పల్లె వెలుగు)**

పోరుమామిళ్లలోని మహర్షి స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికే ఫేర్వెల్ డే కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. విద్యా విలువలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చే మహర్షి స్కూల్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు, స్కిట్లతో ప్రేక్షకులను అలరించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసేలా నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్ విజయాలకు దోహదపడే సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు, “పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించగలుగుతారు. పరీక్షలను భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇచ్చే మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు” అని సూచించారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ తన పద్యాలు, ప్రేరణాత్మక



మాటలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. “జీవితంలో విజయం సాధించాలంటే కష్టపడటం అలవాటు చేసుకోవాలి. చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని నిర్ణయించుకుని, నిరంతర సాధనతో ముందుకు సాగితే ఏ శిఖరమైనా చేరుకోవచ్చు” అంటూ విద్యార్థుల భవిష్యత్తుపై ఆశాజనకమైన సందేశాన్ని అందించారు. త్వరలో జరగనున్న టెన్త్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు రోజూ క్రమంగా చదువుకోవాలని, సమయపాలన పాటించాలని సూచించారు. అనవసర ఆందోళనలకు లోనుకాకుండా ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ ప్రశాంత మనస్సుతో పరీక్షలకు సిద్ధమవ్వాలని తెలిపారు. ఈ ఫేర్వెల్ డే కార్యక్రమం విద్యార్థుల జీవితంలో మరచిపోలేని మధుర జ్ఞాపకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కరస్పాండెంట్లు గురుమోహన్, భాస్కర్,ప్రధానోపాధ్యాయులు (హెడ్ మాస్టర్) బాల ఓబయ్య,ఇన్‌చార్జ్ ఈశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథి (సీఐ) హేమ సుందర రావు, ఎం.ఈ.ఓ కొండిశెట్టి,ఏ.ఈ.ఎం మహేష్ కుమార్,ఎం.పీ.డీఓ ఉపేంద్ర రెడ్డి,స్కూల్ అసిస్టెంట్లు బాల రాజు, దాదాపీర్,గోల్డ్ స్టూడెంట్ & గ్రూప్2 అధికారి సృజనతో పాటుఅతిథులుగా చెన్నయ్య, రవీంద్ర బాబు, కృష్ణా రెడ్డి, నారాయణ రెడ్డి, బాల సుందరం, రవి, జేమ్స్, కుమార్, చంద్రహాస్ రెడ్డి, రామ గోపాల్ రెడ్డి, పుల్లయ్య, గురయ్య, సురేంద్రనాథ్ రెడ్డి, బాలుడు, శ్రీధర్ పాల్గొన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సాంస్కృతిక అభిరుచులు పెంపొందించడంలో మహర్షి స్కూల్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు







**విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని నారయణ పాఠశాలలో ఈ రోజు జరిగిన “స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్( విద్యార్థుల నేతృత్వం లోని సమావేశాలు )“ ఒకటవ తరగతి విద్యార్థులు తమ నైపుణ్యలను ప్రదర్శించడం జరిగినది ఈ కార్యక్రమము ఈ రోజు మొదటి రోజు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఒకటవ తరగతి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు ముఖ్య అతిథులుగా ఏజీఎం రమేష్ మరియు ఈ ఛాంప్స్ కోఆర్డినేటర్ ప్రియాంక విచ్చేసారు. కార్యక్రమానికి ఆదోని నారాయణ ప్రిన్సిపల్ శ్రీ లక్ష్మీ రెడ్డి అధ్యక్ష తన వహిస్తూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఒక్కొక్క విద్యార్థి తమ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించడమే ఈ యొక్క కార్యక్రమము ముఖ్య ఉద్దేశం అని తెలిపారు మరియు రేపటి దినము అనగా 28-02-26 కూడా 2వ తరగతి విద్యార్థులకు స్టూడెంట్ లేడ్ కాన్ఫరెన్స్ (ఎస్ ఎల్ సి) కార్యక్రమం కొనసాగుతుంది అని అన్నారు.తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ముందు మాట్లాడటం ద్వారా విద్యార్థులు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటారని ఈ ఛాంప్స్ కోఆర్డినేట్ ప్రియాంక తెలిపారు. ఎస్ ఎల్ సి లు విద్యార్థులను సాధారణ పాఠ్యపుస్తకాలకు మించి ఆలోచించమనిప్రోత్సహిస్తాయి అందువల్ల, విద్యార్థులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని, దానిని తమకు నచ్చిన సృజనాత్మక రీతిలో ప్రదర్శిస్తారని ఏజిమ్ రమేష్ తెలిప్యారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులందరూ పాల్గొనడం జరిగినది.





# చట్ట సవరణ బిల్లులు దగ్ధం-పేదల భూములు పెద్దలకు అప్పచెప్పేందుకు కుట్ర






**అసైన్డ్ భూములసవరణ విరమించుకోవాలి.**

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం.**

**ఆదోని (పల్లె వెలుగు):**

పెట్టుబడి దారులు, కార్పొరేట్ లు మరియు వ్యాపారవేత్తలకు , అప్పనంగా పేద భూములుఅప్పచెప్పేందుకు,ఈరోజు అసెంబ్లీలో 9/77 అసైన్డ్ చట్టాన్ని సవరిస్తున్నట్లు అసెంబ్లీలో జరిగే చర్చను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బి వీరశేఖర్, కె.వి నారాయణ డిమాండ్ చేశారు. ఆదోని పట్టణం లోని పాతబస్టాండ్ లో అసైన్డ్ చట్ట సవరణ బిల్లులు కాపీలు దగ్ధం కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.లింగన్న అధ్యక్షత వహించారు, అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బి.విరశేఖర్, కె.వి.నారాయణ మాట్లాడుతూ, భూమి లేని పేదలకు ప్రభుత్వ బంజరు భూములు ఇచ్చి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, అనేక పోరాటాల ఫలితంగా ఆ సైన్డ్, భూ సీలింగ్ చట్టాలు వచ్చాయి, నాటి ప్రభుత్వాలు 9/77 చట్టాన్ని తెచ్చాయి, దీనివల్ల జిల్లాలో రాష్ట్రంలో అనేక మంది పేదలకు భూములు దక్కాయి, భూమి పొందిన కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాయి, అలాంటి పేదలకు వరంగా ఉన్న చట్టాన్ని సవరణ చేస్తూ ఈ రోజు అసెంబ్లీలో చర్చ చేయడం చాలా దుర్మార్గకరమైన చర్యని వారు విమర్శించారు, నిత్యం పేదల పక్షపాతి పేదల కోసం పనిచేస్తున్న అని చెప్పుకునే కూటమి నాయకులు, పేద అంటే ఎలాంటి ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్థం అవుతుంది అని వారు అన్నారు, పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు ఊడిగం చేసే ఈ ప్రభుత్వం వారి మెప్పుకోసమే చట్ట సవరణ చేయడం దుర్మార్గకరమని వారు అన్నారు, ప్రధానంగా మన జిల్లాలో నేటికీ భూమిలేని కుటుంబాలు అనేకం ఉన్నాయి, ఈ చట్టం వల్ల న్యాయం చేయాల్సింది పోయి ఉన్న భూములను లాక్కునే ప్రయత్నం చేయడం దుర్మార్గమని వారు అన్నారు, జిల్లా ప్రజా ప్రతినిధులు అసెంబ్లీలో జరిగే ఈ చర్చల్లో 9/77 చట్టం యధావిధిగా కొనసాగేలా చర్చల్లో పాల్గొనాలని వారు అన్నారు, లేని పక్షంలో జిల్లా ప్రజా ప్రతినిధులు గ్రామీణ పేదలను మోసం చేసిన వారు అవుతారని వారు అన్నారు, స్వాతంత్ర నంతరం విభజిత ఆంధ్రప్రదేశ్ లో భూమిలేని దళిత, గిరిజన మరియు బలహీన వర్గాల పేదలకు సుమారు 33 లక్షల 50 వేల ఎకరాలు ప్రభుత్వాలు పంపిణీ చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో సుమారు 13 నుండి 15 లక్షల ఎకరాలు అక్రమంగా అనర్హుల చేతిలో ఉన్నట్లు వివిధ సందర్భాల్లో ప్రభుత్వాలు ప్రకటించాయి. ఈ భూములన్నీ వెనక్కి తీసుకొని 9/77 చట్టం ప్రకారంగా తిరిగి పేదలకు ఇస్తామని కూడా ప్రకటించాయి. ఈ విషయం గతంలో కోనేరు రంగారావు కమిటీ కూడా చెప్పింది. గత ప్రభుత్వము, ఈ ప్రభుత్వం కూడా అనర్హుల చేతులో ఉన్న అసైన్ భూములను తిరిగి పేదలకు ఇస్తామని వివిధ సందర్భాల్లో ప్రకటించాయి. కానీ గత ప్రభుత్వము అసైన్డ్ భూములను పొందిన వారు 20 ఏళ్ల తర్వాత అమ్ముకోవచ్చని చట్ట సవరణ చేసింది.ఈ సవరణ వల్ల సుమారు 7 లక్షల ఎకరాలు అనర్హులు లబ్ధి పొందినట్లు ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా చెప్పింది. ప్రస్తుతం ఈ భూములో ఎటువంటి లావాదేవీలు జరగకూడదని నిషేధం విధించింది. ఈ భూములన్నీ గుర్తించి తిరిగి అర్హులైన పేదలకు ఇస్తామని చెప్పి రెండుసార్లు రెవిన్యూ సదస్సులు కూడా జరిపింది. కానీ ఒక్క ఎకరం అనర్హుల చేతిలో నుండి బయటకు తీసి పేదలకు ఇవ్వలేదు. గత ప్రభుత్వం చట్ట సవరణ చేయబోతే మేము అధికారంలోకి వస్తే చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చిన నాయకులు మాట నిలబెట్టుకోవాలని వారన్నారు, అసైన్డ్ భూములను రక్షించడానికి 9/77 చట్టాన్ని ఎంతో కష్టపడి తెచ్చిన మహానుభావులు ఎస్.ఆర్. శంకరన్ (ఐ ఎ ఎస్ )గారు తీసుకొచ్చారు. ఈ చట్టం పేదల భూములకు రక్షణ కవచం లాంటిది. అటువంటి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తూ వచ్చాయి. ప్రస్తుతము మన జిల్లాలో అన్యాక్రాంతమైనటువంటి భూములను తిరిగి పేదలకు ఇవ్వాలని చెబుతున్న చట్టాన్ని సవరించి అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ భూములన్నీ కారు చౌకగాను, ఉచితంగాను పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు రాజకీయ నాయకులకు వ్యాపారవేత్తలకు కట్టబెట్టేలా అసైన్డ్ చట్టాన్ని సవరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. ఈ కొత్త చట్టం అమలులోకి వస్తే జిల్లాలో పేద వాడి చేతిలో సెంటు భూమి కూడా మిగలదు. మొత్తం భూములన్ని కార్పొరేట్ల చేతుల్లోకి పోయి వ్యవసాయ రంగం పూర్తిగా ధ్వంసం అవుతుంది. గ్రామీణ పేదలు, సన్నా, చిన్న కారు రైతులంతా వీధిన పడతారు. కాబట్టి 9/77 లో వచ్చిన అసైన్డ్ చట్టాన్ని యధావిధిగా అమలు చేయడానికి శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యులు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి9/ 77 చట్టాన్ని యధావిధిగా అమలు చేయడానికి కృషి చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు, ఈ. తిక్కన్న, బి. బాలకృష్ణ, డి.రామాంజనేయులు, శ్రీరాములు, ఎం.కృష్ణ, మహబూబ్ భాష, శ్రీనివాసులు, బుజ్జులు, వివిధ గ్రామాల, మండలాల నాయకులు హాజరయ్యారు.

# ఆదోని మిల్టన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్









**విద్యార్థుల అద్భుత ఆవిష్కరణలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

స్థానిక మిల్టన్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన ప్రదర్శన) అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు డి. మోహన్ రావు, వెంకటేష్, మరియు నాగరాజ్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. సందర్శకులను కట్టిపడేసిన ఆవిష్కరణలు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నిత్య జీవితంలో ఉపయోగపడే సరికొత్త ప్రయోగాలతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ముఖ్యంగా ఈ క్రింది ప్రాజెక్టులు హైలైట్‌గా నిలిచాయి.పెడల్ లేని సైకిల్ ఏమాత్రం శ్రమ లేకుండా, పెడల్ తొక్కాల్సిన అవసరం లేకుండానే ముందుకు వెళ్లే సైకిల్‌ను విద్యార్థులు రూపొందించారు. ఇది సందర్శకులందరి దృష్టిని ఆకర్షించింది.సర్వింగ్ రోబోట్ సాంకేతికతపై తమకున్న పట్టును నిరూపిస్తూ విద్యార్థులు ఒక అద్భుతమైన రోబోట్‌ను తయారు చేశారు. ఇది ఎవరి సహాయం లేకుండా స్వయంగా కదులుతూ అతిథులకు కూల్ డ్రింక్స్ మరియు ఇతర వస్తువులను సరఫరా చేస్తూ అందరినీ అబ్బురపరిచింది. క్యాపిటల్ డిటెక్టర్ (వరల్డ్ మ్యాప్ ప్రాజెక్ట్) వరల్డ్ మ్యాప్‌పై ఒక దేశాన్ని ఎంచుకోగానే, దానికి సంబంధించిన రాజధానిని (క్యాపిటల్ సిటీ) టెక్నాలజీ సాయంతో గుర్తించే ఈ ప్రాజెక్ట్ విద్యార్థుల మేధస్సుకు నిదర్శనంగా నిలిచింది. ఎలక్ట్రిక్ సైకిల్: పర్యావరణ హితాన్ని కాపాడే ఉద్దేశంతో విద్యార్థులు తయారు చేసిన ఎలక్ట్రిక్ సైకిల్ భవిష్యత్తు రవాణా అవసరాలకు ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే ఇలాంటి వినూత్న ప్రయోగాలు చేయడం గర్వకారణమని, వారికి మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

# సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ, టీడీపీకి కోవర్టు : మందాల భాస్కర్

**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 27:**

మందాల భాస్కర్ బీజేపీ, టీడీపీకి కోవార్టుగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ చేసి మాలలను అణచివేసే కుట్రలు చేస్తున్నారని మాల సంఘాల జాక్ రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్ మండిపడ్డారు. బీజేపీ, టీడీపీకి కోవార్టుగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ చేసి మాలలను అణచివేసే కుట్రలు చేస్తున్నారని మాల సంఘాల జాక్ రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్ మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లు మూలంగా మాలలు విద్యా, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మాల సంఘాల విద్యార్థి జాక్ రాష్ట్ర చైర్మన్ మదాసి రాహుల్‌రావు మాట్లాడుతూ అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలను అణచివేసే కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాలలకు రిజర్వేషన్లు తొలగించే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మాలలకు ద్రోహం చేసిన సీఎం రేవంత్‌రెడ్డిని ఏ పార్టీలో ఉన్న వెంటాడి ఒడిస్తామని ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాలలకు రిజర్వేషన్లు తొలవారు హెచ్చరించారు.



# క్రీడా పాఠశాల పిలుస్తోంది




మీ పిల్లలను క్రీడా పాఠశాలల్లో చేర్పించాలనుకుంటున్నారా..? విద్యతోపాటు ఆటల్లో మెరికల్లా మార్చి బంగారు భవితకు బాటలు వేయాలని ప్లాన్ చేస్తున్నారా..? మరెందుకు ఆలస్యం ప్రవేశాలకు నోటిఫికేషన్ వచ్చేసింది?, కరీంనగర్‌తోపాటు రాష్ట్రంలోని మరో రెండు క్రీడా పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. రాష్ట్రంలో జిల్లాతోపాటు మరో రెండు విద్యాలయాలు.. 4వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం. ఆన్‌లైన్‌లో వివరాల నమోదుకు మార్చి 4వరకు ఆఖరు. మూడు దశల్లో పోటీలు.. ప్రతిభచూపిన వారికి అడ్మిషన్

మీ పిల్లలను క్రీడా పాఠశాలల్లో చేర్పించాలనుకుంటున్నారా..? విద్యతోపాటు ఆటల్లో మెరికల్లా మార్చి బంగారు భవితకు బాటలు వేయాలని ప్లాన్ చేస్తున్నారా..? మరెందుకు ఆలస్యం ప్రవేశాలకు నోటిఫికేషన్ వచ్చేసింది?, కరీంనగర్‌తోపాటు రాష్ట్రంలోని మరో రెండు క్రీడా పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. కాగా, 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారు అర్హులని, మూడు దశల్లో ఎంపిక పోటీలు ఉంటాయని కరీంనగర్ జిల్లా యువజన క్రీడాశాఖాధికారి వీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈనెల 26 నుంచి మార్చి 4 లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. తొలి విడత మార్చి 13 నుంచి 17 వరకు మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, ఆ తర్వాత మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లా స్థాయి, ఏప్రిల్ 27 నుంచి మే 1 వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, 60 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్ పోటీలు ఉంటాయని, ఫ్లెక్సిబులిటీ టెస్ట్, ఎత్తు, బరువు నమోదు చేస్తామని వివరించారు. మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల వయసు ధ్రువీకరణ పత్రం, 3వ తరగతి స్టడీ సర్టిఫికెట్, ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్, 5 ఫొటోలు జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ష్ట్రజ్ఞ్:స్ట్రంర్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి ఆన్‌లైన్ వివరాలు నమోదు చేసుకొని మండల, జిల్లాస్థాయి పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 9704061725, 8008326913 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కరీంనగర్ కలెక్టర్‌గా చిత్రా మిశ్రా కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ పీవోగా ఉన్న చిత్రా మిశ్రా నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న పమేలా సత్పతి కార్మిక శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బదిలీ అయ్యారు. రాజన్న సిరిసిల్ల ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఉన్న గరిమా అగ్రవాల్‌కు పూర్తిస్థాయి కలెక్టర్‌గా బాధ్యతలు ఇచ్చారు. బుధవారం అర్ధరాత్రి ఐఏఎస్‌ల బదిలీలు జరగ్గా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు.

# కరీంనగర్ కలెక్టర్‌గా చిత్రా మిశ్రా

**పమేలా సత్పతి కార్మిక శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బదిలీ**

**రాజన్నసిరిసిల్ల కలెక్టర్‌గా గరిమా అగ్రవాల్‌కు పూర్తి బాధ్యతలు**

**కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 27 :**



కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ పీవోగా ఉన్న చిత్రా మిశ్రా నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న పమేలా సత్పతి కార్మిక శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బదిలీ అయ్యారు. రాజన్న సిరిసిల్ల ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఉన్న గరిమా అగ్రవాల్‌కు పూర్తిస్థాయి కలెక్టర్‌గా బాధ్యతలు ఇచ్చారు. బుధవారం అర్ధరాత్రి ఐఏఎస్‌ల బదిలీలు జరగ్గా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. 2015 బ్యాచ్‌కు చెందిన పమేలా సత్పతి 2023 అక్టోబర్ 31 నుంచి కరీంనగర్ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. ఇటీవల పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను కూ డా పూర్తిచేశారు. తాజాగా కార్మికశాఖ ప్రత్యేక కమిషనర్‌గా వెళ్తున్నారు. ఆమె స్థానంలో 2019 బ్యాచ్‌కు చెందిన చిత్రా మిశ్రా వస్తున్నారు. 2020-21లో నాగర్‌కర్నూల్‌లో ట్రైనీ కలెక్టర్‌గా, 2021 జూన్ నుంచి 2024 ఫిబ్రవరి వరకు నిజామాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా, 2024 ఫిబ్రవరి నుంచి ఐటీడీఏ పీవోగా కొనసాగుతున్నారు. 2021 సెప్టెంబర్ నుంచి 2023 జూలై వరకు నిజామాబాద్ జిల్లా మున్సిపల్ కమిషనర్‌గా అదనపు ఇన్‌చార్జి బాధ్యతలు కూడా నిర్వర్తించారు. ప్రస్తుత కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం రిలీవ్ అయ్యే అవకాశాలుండగా, చిత్రా మిశ్రా విధుల్లో చేరుతారని అధికారులు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్ రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ) : 2019 బ్యాచ్‌కు చెందిన గరిమా అగ్రవాల్ గత అక్టోబర్ 23న రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె జాయిన్ అయిన కొద్ది రోజులకే కలెక్టర్ హరిత సెలవులో వెళ్లడంతో అప్పటి నుంచి ఇన్‌చార్జి కలెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఆమె పూర్తి స్థాయి కలెక్టర్‌గా నియమితులయ్యారు. దాంతో గరిమా అగ్రవాల్ గురువారం కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# కుల వివక్షతోనే పసిపాప మృతి

**బాధ్యులను కఠినంగా శిక్షించాలి**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




**మంథని, ఫిబ్రవరి 27:**
నాగర్‌కర్నూల్ జిల్లాలో కుల వివక్ష రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిందని, ఈ ఘటన అత్యంత బాధాకరమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విచారం వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వెళ్లిన రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై దాడి చేసి పసిపాప మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మంథనిలోని జ్యోతిబా పూలే విగ్రహం నుంచి అంబేదర్‌చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయం దాకా మూతికి నల్లగుడ్డ కట్టుకొని బీఆర్ఎస్ నాయకులతో కలిసి మౌన ర్యాలీ తీశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కుల వివక్ష రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిందని, ఈ ఘటన అత్యంత బాధాకరమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విచారం వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వెళ్లిన రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై దాడి చేసి పసిపాప మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మంథనిలోని జ్యోతిబా పూలే విగ్రహం నుంచి అంబేదర్‌చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయం దాకా మూతికి నల్లగుడ్డ కట్టుకొని బీఆర్ఎస్ నాయకులతో కలిసి మౌన ర్యాలీ తీశారు. అనంతరం ఆర్డీవో సురేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ, పాప మృతి ఘటన గురించి వింటేనే మనం ఏ కాలంలో ఉన్నామో తెలియడం లేదన్నారు. కులాలను పుట్టించిన కాంగ్రెస్ పార్టీ, ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మనుషుల మధ్య వైషమ్యాలను సృష్టించి అవమానపర్చడం సాధారణమైందన్నారు. తాజాగా నల్గొండ జిల్లాలో రాజేశ్ అనే యువకుడు లాకప్ డెత్‌లో చనిపోతే, అకడ ఎస్‌హెచ్‌వోగా ఉన్న ఓసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని రక్షిస్తూ ఘటనకు బీసీ సామాజిక వర్గానికి చెందిన సీఐని బాధ్యుడిని చేస్తూ సస్పెండ్ చేశారని మండిప డ్డారు. హోం శాఖను తన దగ్గర పెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఘటనపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్‌గాంధీ ఇలాంటి ఘటనలపై స్పందించాలని హితవు పలికారు. ఇక్కడ భూపాలపల్లి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేశ్, కౌన్సిలర్ మాచీడి రాజుగౌడ్, విలోచవరం సర్పంచ్ కొండా రవీందర్, నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, కాయితీ సమ్మయ్య, తిరుపతి, హరీశ్, ఆసీఫ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే రైతుభరోసా డ్రామా

**ఎన్నికలప్పుడే రేవంత్‌రెడ్డికి గుర్తుకొస్తుంది**

**మున్సిపల్ ఎన్నికలు పూర్తయి ఇన్ని రోజులైనా జమ చేయరా**

**మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధ్వజం**

**మానకొండూర్, ఫిబ్రవరి 27 :**



ఎకరానికి 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని ఆశపెట్టి, రెండేళ్లలో రెండు సీజన్లకు ఎగనామం పెట్టి రైతులను నిలువునా ముంచారని మండిపడ్డారు. మానకొండూర్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎన్నికలప్పుడే రైతు భరోసా గుర్తుకు వస్తున్నదని, ఓట్లు దండుకునేందుకే డ్రామా ఆడుతున్నారని, మోసం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధ్వజమెత్తారు. ఎకరానికి 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని ఆశపెట్టి, రెండేళ్లలో రెండు సీజన్లకు ఎగనామం పెట్టి రైతులను నిలువునా ముంచారని మండిపడ్డారు. మానకొండూర్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామంటూ అబద్ధపు హామీలతో రేవంత్‌రెడ్డి గద్దెనెక్కాడని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా పెట్టుబడి సాయం అందించకుండా, పండించిన ధాన్యం కొనకుండా, బోనస్ ఇవ్వకుండా అన్నదాత ఉసురు తీస్తున్నదని మండిపడ్డారు. ప్రతీసారి ఎన్నికల ముందు రైతు భరోసా డ్రామా ఆడుతున్నారని, ఎన్నికలవగానే వేస్తామని చెప్పి మోసం చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయి ఇన్ని రోజులైనా ఇంకా ఎందుకు జమచేయడం లేదని ప్రశ్నించారు. క్యాబినేట్ సమావేశంలో రైతుభరోసా, యూరియా కష్టాలపై ఉలుకు పలుకూ లేదన్నారు. కానీ, అన్నదాతల నోట్లో మట్టి కొట్టి గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్లు ఇస్తామని తీర్మానం చేయడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. మానకొండూర్ నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యేల అక్రమాలు మితిమీరుతున్నా ఎమ్మెల్యే కవ్వంపల్లి పట్టించుకోక పోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఆయన అనుచరులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూడా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఇల్లంతకుంట మండలంలో ఒకరి పేరు మీద వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను డ్రా చేసుకున్నారని గుర్తు చేశారు. ఇటీవల శంకరపట్నం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బసవయ్య సమీప బంధువు గద్దపాక మహిళా సంఘాల సీఏ లక్ష్మి వేరే ఆమె పేరు మీద వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కును దుర్వినియోగం చేశారని, బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. క్యాబినేట్ సమావేశంలో రైతుభరోసా, యూరియా కష్టాలపై ఉలుకు పలుకూ లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే బాధితుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, పిట్టల మధు, గుర్రం కిరణ్‌గౌడ్, వెన్న అనిల్, రాచకట్ల వెంకటస్వామి, ఎనగందుల సుదర్శన్, బోడ రాజశేఖర్, రహమత్ అలీ, ఇస్కుల్ల అంజయ్య, గడ్డం సంపత్, పిండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



చెక్కులను పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.







**ఆదోని (పల్లె వెలుగు):**
ఈరోజు ఆదోని నియోజవర్గంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 70 మంది బాధితులకు రూ.27 లక్షల 56 వేలు 659 రూపాయలు ఆర్థిక సహాయం చెక్కులు అందజేశారు. మాజీ శాసనసభ్యులు, ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాలకు మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయకులు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.(ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు అన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిది అంటూ చెప్పారు. ఇప్పటిదాకా మీనాక్షి నాయుడు అన్న సహకారంతో 489 మందికి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటిదాకా వచ్చిన సీఎం రిలీఫ్ 1 కోటి 73 వేల 178 రూపాయలు, బాధితులకు పంపిణీ చేసాము, రావాల్సిన చెక్కులు 241 చిక్కులు ఇంకా రావాల్సింది ఉందని తెలిపిన ఉమాపతి నాయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిందేశంకర్, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, కర్నూల్ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ రంగన్న, అయ్యన్న, ఎక్స్ కౌన్సిల్ బాలాజీ, నారాయణపురం శేఖర్, ఎంపీటీసీ కరెప్ప, విరుపాక్షి, కృష్ణ, నాగరాజు, ధన సింగ్, సుబ్బారెడ్డి, అన్వర్ భాష, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వేతనాలు పెంచరు నెలనెలా ఇవ్వరు-కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు




**(పల్లె వెలుగు):**
పంచాయతీ కార్మికులను కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు చూస్తున్నది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే మరిచిపోయింది. నెలకు 26 వేల కనీస వేతనం చెల్లిస్తామని, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కల్పిస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కేడర్ల వారీగా వేతనాలు చెల్లిస్తామని, గ్రీన్ చానల్ ద్వారానే వేతనాలు అందిస్తామని ఇలా అనేక వాగ్దానాలు చేసినా.. ఇప్పుడు ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని కార్మికులు భగ్గుమంటున్నారు. పంచాయతీ కార్మికులపై కాంగ్రెస్ చిన్నచూపు..జీపీ కార్మికులకు ఎన్నికల ముందు అనేక హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టని పాలకులు నాలుగు నెలలుగా అందని జీతాలు. కొత్త పాలకవర్గం వచ్చినా మారని బతుకులు కేసీఆర్ హయాంలో పెంచిన వేతనాలే ఇప్పటికీ దిక్కు 26 వేల వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ హామీలు ఉత్తవే ఆందోళన చేస్తున్నా పట్టని సర్కారుపై ఆగ్రహం స్పందించకుంటే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక పంచాయతీ కార్మికులను కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు చూస్తున్నది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే మరిచిపోయింది. నెలకు 26 వేల కనీస వేతనం చెల్లిస్తామని, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కల్పిస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కేడర్ల వారీగా వేతనాలు చెల్లిస్తామని, గ్రీన్ చానల్ ద్వారానే వేతనాలు అందిస్తామని ఇలా అనేక వాగ్దానాలు చేసినా.. ఇప్పుడు ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని కార్మికులు భగ్గుమంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో స్థిరీకరిస్తూ పెంచిన వేతనాలనే అందిస్తున్నారని, అవి కూడా నెలనెలా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఇలా అయితే తమ కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆవేదన చెందుతున్ననారు. గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు పొందే కార్మికులకు నాలుగు నెలలుగా ఇవ్వడం లేదని, ఇక ఆన్‌లైన్‌లో పేర్లు నమోదుకాని కార్మికుల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని, ఏడెనిమిది నెలలుగా వేతనాలు అందడం లేదని వాపోతున్నారు. దీంతో చాలా మంది విధులకు హాజరు కాకుండా వేరే వృత్తుల్లోకి వెళ్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకిచ్చిన హామీలు నెరవేర్చాలని, లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. కరీంనగర్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ) : పారిశుధ్య కార్మికులు, పంప్ ఆపరేటర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు ప్రతి రోజూ పనిచేస్తేనే పంచాయతీలు నిర్వహణకు నోచుకుంటాయి. ఉమ్మడి రాష్ట్రంలో అరకొర వేతనాలతో విధులు నిర్వహిస్తూ వచ్చిన పంచాయతీ సిబ్బంది, కార్మికులకు కేసీఆర్ ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇచ్చారు. 2019 నవంబర్‌లోనే నెలకు 6,500 వేతనాన్ని పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆ తర్వాత 2020 మేలో మరో వెయ్యి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మొత్తంగా పంచాయతీ కార్మికులు, సిబ్బందికి ప్రతి నెలా 9,500కు పెంచారు. అంతే కాకుండా 2 లక్షల జీవిత బీమా సదుపాయాన్ని కల్పించారు. అయితే కేసీఆర్ హయాంలో పెంచిన వేతనాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేస్తూ వస్తున్నది. వాటిని కూడా ప్రతి నెలా ఇవ్వకుండా ఐదారు నెలలకోసారి ఇస్తున్నది. దీంతో తమ కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని కార్మికులు వాపోతున్నారు. కేసీఆర్ హయాంలో ప్రవేశ పెట్టిన గ్రీన్ ఛానల్ విధానంలో ప్రతి నెలా వేతనాలు అందేవి. పాలకవర్గాలు లేక రెండేళ్ల పాటు కార్మికులు కష్ట కాలాన్ని అనుభవించారు. పాలకవర్గాలు ఏర్పడిన తర్వాతనైనా తమ బతుకులు మారుతాయని భావించిన కార్మికులకు నిరాశే ఎదురవుతున్నది. కరీంనగర్ జిల్లాలో గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు పొందుతున్న సుమారు 1,432 మందికి గడచిన నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. ఇక ఆన్‌లైన్‌లో నమోదు కాని మరో 300 మందికిపైగా కార్మికుల పరిస్థితి అయితే మరీ అధ్వానంగా మారింది. వీరికి ఏడెనిమిది నెలలుగా వేతనాలు అందడం లేదని తెలుస్తున్నది. వీరికి వేతనాలు వచ్చినా ఆన్‌లైన్‌లో నమోదైన వారికి ఇచ్చే విధంగా 9,500 చేతికి రావడం లేదు. కొన్ని గ్రామ పంచాయతీల్లో 7 వేలు, మరి కొన్ని పంచాయతీల్లో చూస్తే 6 వేలే ఇస్తున్నట్టు తెలుస్తున్నది. వీరి బతుకులు దుర్భరంగా మారడంతో చాలా మంది కార్మికులు పనులు మానేసి ఇతర పనుల్లోకి వెళు _న్నారు. మండిపడుతున్న కార్మికులు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, తమ ప్రధాన డి మాండ్లను నెరవేర్చాలని పంచాయతీ కార్మికులు తరచూ ఆందోళనలు చేస్తున్నారు. రెండేళ్లలో రెండు మూడు సార్లు సమ్మెకు వెళ్లే ప్రయత్నాలు చేశారు. అయినా తమను పట్టించుకునేవారు లేరని ఆవేదన చెందుతున్నారు. తమ ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇపుడు తమ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహిస్తున్నారు. రెండే ళ్ల కాలంలో నెల నెలా అందాల్సిన వేతనాలు ఎప్పుడో ఐదారు నెలలకు ఒకసారి రావడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో తమ న్యా యమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, తగిన బడ్జెట్ కేటాయించి తమ వేతనాలు పెంచాలని వేడుకుంటున్నారు. లేని పక్షం లో అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నం..మాకు గతంలో నెల నెలా వేతనాలు అందేవి. ఇప్పుడు నాలుగైదు నెలలకు కూడా రావడం లేదు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నం. ఆన్‌లైన్‌లో నమోదుకాని కార్మికుల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉన్నది. వాళ్లకు ఇంకా చాలా ఆలస్యంగా వేతనాలు ఇస్తున్నరు. మా వేతనాలు కనీసం 26 వేలకు పెంచాలి. అది కూడా ప్రతి నెలా చెల్లించాలి. ఇప్పటివరకు పలుసార్లు ఆందోళనలు చేసినం. సమ్మెకు వెళ్లే ప్రయత్నాలు చేసినం. అయినా ప్రభుత్వం మా మొర ఆలకించడం లేదు. ఇప్పటికైనా స్పందించి మా సమస్యలు పరిష్కరించాలి. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. పాలకవర్గాలు ఏర్పడిన తర్వాతనైనా తమ బతుకులు మారుతాయని భావించిన కార్మికులకు నిరాశే ఎదురవుతున్నది. కరీంనగర్ జిల్లాలో గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు పొందుతున్న సుమారు 1,432 మందికి గడచిన నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. ఇక ఆన్‌లైన్‌లో నమోదు కాని మరో 300 మందికిపైగా కార్మికుల పరిస్థితి అయితే మరీ అధ్వానంగా మారింది. వీరికి ఏడెనిమిది నెలలుగా వేతనాలు అందడం లేదని తెలుస్తున్నది. వీరికి వేతనాలు వచ్చినా ఆన్‌లైన్‌లో నమోదైన వారికి ఇచ్చే విధంగా 9,500 చేతికి రావడం లేదు. కొన్ని గ్రామ పంచాయతీల్లో 7 వేలు, మరి కొన్ని పంచాయతీల్లో చూస్తే 6 వేలే ఇస్తున్నట్టు తెలుస్తున్నది. వీరి బతుకులు దుర్భరంగా మారడంతో చాలా మంది కార్మికులు పనులు మానేసి ఇతర పనుల్లోకి వెళు _న్నారు. మండిపడుతున్న కార్మికులు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, తమ ప్రధాన డి మాండ్లను నెరవేర్చాలని పంచాయతీ కార్మికులు తరచూ ఆందోళనలు చేస్తున్నారు. రెండేళ్లలో రెండు మూడు సార్లు సమ్మెకు వెళ్లే ప్రయత్నాలు చేశారు. అయినా తమను పట్టించుకునేవారు లేరని ఆవేదన చెందుతున్నారు. తమ ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇపుడు తమ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహిస్తున్నారు. రెండే ళ్ల కాలంలో నెల నెలా అందాల్సిన వేతనాలు ఎప్పుడో ఐదారు నెలలకు ఒకసారి రావడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో తమ న్యా యమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, తగిన బడ్జెట్ కేటాయించి తమ వేతనాలు పెంచాలని వేడుకుంటున్నారు. లేని పక్షం లో అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నం..మాకు గతంలో నెల నెలా వేతనాలు అందేవి. ఇప్పుడు నాలుగైదు నెలలకు కూడా రావడం లేదు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నం. ఆన్‌లైన్‌లో నమోదుకాని కార్మికుల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉన్నది. వాళ్లకు ఇంకా చాలా ఆలస్యంగా వేతనాలు ఇస్తున్నరు. మా వేతనాలు కనీసం 26 వేలకు పెంచాలి. అది కూడా ప్రతి నెలా చెల్లించాలి. ఇప్పటివరకు పలుసార్లు ఆందోళనలు చేసినం. సమ్మెకు వెళ్లే ప్రయత్నాలు చేసినం. అయినా ప్రభుత్వం మా మొర ఆలకించడం లేదు. ఇప్పటికైనా స్పందించి మా సమస్యలు పరిష్కరించాలి. బుడిగె అంజయ్య, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు.. ఇచ్చిన హామీలు అమలు చేయాలి. పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. గ్రీన్ చానల్ ద్వారా కార్మికుల వేతనాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చూడాలి. ప్రతి ఒక్కరి పేరును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. కార్మికులకు చట్ట ప్రకారం రావల్సిన ప్రయోజనాలు కూడా అందడం లేదు. ఏడాదికి రెండు జతల బట్టలు, కొబ్బరి నూనె, బెల్లం, గ్లౌజ్‌లు, బూట్లు వంటి సదుపాయాలు కల్పించాలి. ముఖ్యంగా వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలి. లేని పక్షంలో అదే అసెంబ్లీని ముట్టడిస్తామని మా యూనియన్ పక్షాన హెచ్చరిస్తున్నం. కొప్పుల శంకర్, సీఐటీయూ నాయకుడు.

# బహుమతులు అందజేసిన మండల అధ్యక్షులు కాసిం వలి







**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 27**

నందవరం మండల పరిధిలోని స్థానిక మాచాపురం గ్రామంలో శ్రీ శ్రీ కోటేశ్వర మాత దేవర సందర్భంగా ఎద్దులు బండి గిరిక పోటీలను నిర్వహించారు టీడీపీ నాయకులు మండల పరిధిలో మాచాపురం గ్రామంలో శ్రీ శ్రీ కోటేశ్వరమ్మ దేవర సందర్భంగా జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఖాసింవలి ఆధ్వర్యంలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఎద్దుల బండి గిరికే (పరుగు) పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి గిరక పోటీలకు వచ్చినటువంటి ఎద్దుల జతలు మొత్తం 21 జతలు పాల్గొన్నాయి అందులో ఆరు జతలు మాత్రమే విజేతలుగా నిలిచాయి 1. మొదటి బహుమతి అందుకున్న ఆకుల మంగయ్య గుడికల్లు గ్రామం వారి ఎద్దులు గిరక పోటీల్లో 3878:10 టిడిపి మండల కన్వీనర్ ఖాసీంవలి చేతుల మీదుగా 30 వేల రూపాయలను అందుకున్నారు. 2.రెండవ బహుమతి తోక భీమేష్ ఇందువాసి గ్రామం గట్టు మండలం గద్వాల జిల్లా వారి ఎద్దులు గిరక్క పోటీలో 3680:4 అడుగులు లాగి రెండవ బహుమతి 25వేల రూపాయలు గెలుచుకోవడం జరిగింది 3.మూడవ బహుమతి హరినాథ్ రెడ్డి దేవనబండ గిరిక పోటీల్లో 3636.7 అడుగులు లాగి మూడో బహుమతి 20వేల రూపాయలు 4. నబిసబ్ రంగదళ గ్రామం మనీ మండలం రాయచూరు జిల్లా వారి ఎద్దులు గిరక పోటీల్లో 3616.5 నాలుగోవ బహుమతి 15000 రూపాయలు గెలుపు పొందినారు. 5. చాకలి ధర్మరాజు తుగ్గలి మండలం వారి ఎద్దులు గిరిక పోటీల్లో 3614.11 అడుగులు లాగే ఐదవ ఐదవ బహుమతి పదివేల రూపాయలను గెలుపొందారు 6.గుడికల్లు గ్రామానికి చెందిన రామయ్య ఎద్దులు గిరక పోటీల్లో 3600 లాగి అరవ బహుమతిని 5000 రూపాయలు అందుకున్నారు చుట్టూ పక్కల ఉన్న మండలాలు వివిధ గ్రామాలు పోటీలో పాల్గొన్నారు.తెలుగువారి సంప్రదాయమైన ఎద్దుల బండి పోటీలు కేవలం వినోదం మాత్రమే కాదు, మన రైతు బిడ్డల పౌరుషానికి, పట్టుదలకు నిదర్శనం. యువతకు మన క్రీడలపై అవగాహన పెంచేందుకే ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ విజయరాజు పెద్ద పేరుసాబ్.బడేసాబ్ వలి మరియు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసీల గుండెచప్పుడు ఆచార్య బియ్యాల

**పల్లె వెలుగు ఫిబ్రవరి 27**



ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం జరిగిన సంఘర్షణలో..అటవీ సంపద ఆదివాసీలకే దక్కాలని, వారి భూముల పరాయీకరణకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని నిలదీసి నిగ్గుతేల్చాడు ఆచార్య బియ్యాల జనార్ధన్‌రావు. 'గిరిజన భూముల పరాయీకరణ' అనే అంశంపై ఆయన పీహెచ్‌డీ కూడా చేశారు. నేడు ఆచార్య బియ్యాల జనార్ధన్‌రావు 24వ వర్ధంతి సందర్భంగా.. ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం జరిగిన సంఘర్షణలో..అటవీ సంపద ఆదివాసీలకే దక్కాలని, వారి భూముల పరాయీకరణకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని నిలదీసి నిగ్గుతేల్చాడు ఆచార్య బియ్యాల జనార్దన్‌రావు. 'గిరిజన భూముల పరాయీకరణ' అనే అంశంపై ఆయన పీహెచ్‌డీ కూడా చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఆదివాసీల ఆపద్బాంధవుడిగా అడుగు వేశారు. ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలో అడుగుల సవ్వడితో సంకలో సంచితో వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి తన తొలి అడుగులను ప్రారంభించి, అడవి అంతా కలియతిరిగారు. 1984లో కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్‌గా చేరిన తర్వాత వి ద్యార్థులకు పాఠాలు చెప్పడంలో ప్రత్యేకమైన శైలి ఉండాలని నిరూపించుకున్నారు. అప్పటి నుంచి పాఠాలు చెప్పడం, పరిశోధన చేయడం, ప్రజా ఉద్యమాలతో దోస్తీ చేయడం అనే మూడు విభాగాలుగా తన జీవితాన్ని విభజించుకున్నారు. ఈ విభజనలో ప్రాధాన్యతలు మారాయి గానీ విషయాలు మాత్రం మారలేదు. 80వ దశకంలో పరిశోధనకే ప్రాధాన్యతనిస్తే, 90వ దశకంలో ప్రజాస్వామ్య భావజాలం ప్రచారానికి ప్రాధాన్యత ఇచ్చారు. 1996 నుంచి తెలంగాణ ఉద్యమంలో మునిగిపోయారు. ఈ మొత్తం నడకలో అధ్యయన ఫలితాలను రాబట్టడానికి, వాటిని విద్యార్థులకు, ప్రజలకు విడమరచి చెప్పడానికి ఎంతో కష్టపడ్డారు. పరిశోధకునిగా ఉన్నప్పుడే పౌరహక్కుల ఉద్యమాలకు దగ్గరయ్యారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి ఘటనపై నిజనిర్ధారణ కమిటీలో సభ్యునిగా వెళ్లి అరెస్ట్ అయ్యారు. వరంగల్ జిల్లాలో 1982లో కరువుపై పరిశీలన చేసిన బృందంలో జనార్దన్‌రావు ఒకరు. ఇరవై ఏండ్లుగా ఆదివాసీ ప్రాంతాల్లో, గిరిజన గూడేల్లోని ప్రజల సమస్యలను అధ్యయనం చేయడమే కాకుండా పరిష్కార ప్రయత్నాలు చేయడం కూడా పనిగా పెట్టుకున్నారు. ఆదివాసీల బతుకుదెరువుల మీద, వారి ఆరోగ్యం మీద, వారిపై జరుగుతున్న అణిచివేతల మీద పోరాటానికి ఆయన ఎన్నడూ వెనుకడుగు వేయలేదు. ఆదివాసీ సమస్యల మీద ఆయనకు గల అవగాహన అనుబంధాన్ని గుర్తించిన కారణంగానే రాజీవ్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫౌండేషన్‌లో దక్షిణ భారతదేశం నుంచి కేవలం జనార్దన్‌రావును మాత్రమే ప్రతినిధిగా ఎంచుకున్నారంటే సామాన్య విషయం కాదు. దేశంలోని అన్ని రాష్ట్రాల ఆదివాసీల సమస్యతో పేగు బంధాన్ని పెంచుకున్న వారైనందున..తన మరణానికి రెండేండ్ల ముందు ఆదివాసీలకు స్వయం ప్రతిపత్తిపై రూపొందించిన ప్రకటన (కోషిమా డిక్లరేషన్)పై సంతకం చేసిన అతికొద్దిమందిలో జనార్దన్‌రావు ఒకడు. 'తెలంగాణ గత 50 ఏండ్లుగా రక్తం ధారపోస్తున్నది. ఈ తెలంగాణ ఇంకా రక్తం ధారపోసేందుకు నెత్తురు లేదు. ఇక్కడి ఆకలిచావులు, ఆత్మహత్యలు కొనసాగించడానికి వీల్లేదు. దీనికి కారణం నీళ్లు, నిధులు ఆంధ్రాలో ఖర్చు చేయడమే. ఇక్కడి వనరులపై నీళ్లపై, నియామకాలపై తెలంగాణ ప్రజలకు నిర్ణయాధికారం వస్తే తప్ప ఈ మారణహోమం చల్లారదని ఇందుకు ప్రత్యేక రాష్ట్రమే ఏకైక మార్గం' అని బలంగా నమ్మాడు. ఈ పనిని సాధించడానికి మేధావులు సంపూర్ణంగా కదలాలని చెప్పడానికి విరామం లేకుండా వారిని ఆ దిశగా ముందుకు సాగేందుకుకు తన వంతు పరితపించారు. 1999 నుండి 2001 వరకు మూడేండ్లపాటు కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో జరిగిన సభలు, సమావేశాల్లో జనార్దన్‌రావు చేసిన ఉపన్యాసాలు అగ్రస్థానంలో నిలిచాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజలు ఏమి కోల్పోయారో, ఎలా కోల్పోయారో వివరించడానికి వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేయడం, విశ్లేషించడం, ఉపన్యాసం ఇవ్వడం, చర్చించడం, నిర్మాణాలు ఏర్పరచడం, సమన్వయ పరిచేందుకు జనార్దన్‌రావు చెమటోర్చారు. మహబూబాబాద్ జిల్లా, మునిగలవీడులో 1955 అక్టోబర్ 12న జన్మించిన ఆయన ల్యబర్తి అమ్మమ్మ ఒడిలో పెరిగి, అక్షరాభ్యాసం చేసి, ఓటాయిలో ఓనమాలు దిద్ది, నర్సంపేటలో విద్యనభ్యసించి గోదావరిఖనిలో మేనమామ దగ్గర ఉండి ఇంటర్మీడియట్ చదివి, హనుమకొండ లాల్ బహదూర్ కాలేజీలో డిగ్రీ, విద్యారణ్యపురిలో ఉన్నత విద్యనేర్చాడు. భవితకు పునాది వేసిన ఓరుగల్లులో పోరాట పటిమను పొంది, ఉన్నత శిఖరానికి చేరి ప్రజల తలలో నాలుకయ్యాడు. తెలంగాణ జనగానమై ఆదివాసీ పల్లె కన్నీరు కారుస్తున్నదని ఊహించిన జనార్దన్‌రావు దూరమై నేటికి ఇరవైనాలుగేండ్లు గడిచాయి. ఆదివాసీల పక్షాన గొంతు వినిపించిన ఆయన ఫిబ్రవరి 27న తెలంగాణ ఆదివాసీ ప్రజలకు దుఃఖం మిగిల్చిన రోజు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయంపై గళం విప్పిన ఆయన నేటి విద్యార్థులు, యువకులకు స్ఫూర్తి ప్రదాత. ఆదివాసీల బతుకుదెరువుల మీద, వారి ఆరోగ్యం మీద, వారిపై జరుగుతున్న అణిచివేతల మీద పోరాటానికి ఆయన ఎన్నడూ వెనుకడుగు వేయలేదు. ఆదివాసీ సమస్యల మీద ఆయనకు గల అవగాహన అనుబంధాన్ని గుర్తించిన కారణంగానే రాజీవ్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫౌండేషన్‌లో దక్షిణ భారతదేశం నుంచి కేవలం జనార్దన్‌రావును మాత్రమే ప్రతినిధిగా ఎంచుకున్నారంటే సామాన్య విషయం కాదు. దేశంలోని అన్ని రాష్ట్రాల ఆదివాసీల సమస్యతో పేగు బంధాన్ని పెంచుకున్న వారైనందున..తన మరణానికి రెండేండ్ల ముందు ఆదివాసీలకు స్వయం ప్రతిపత్తిపై రూపొందించిన ప్రకటన (కోషిమా డిక్లరేషన్)పై సంతకం చేసిన అతికొద్దిమందిలో జనార్దన్‌రావు ఒకడు. 'తెలంగాణ గత 50 ఏండ్లుగా రక్తం ధారపోస్తున్నది. ఈ తెలంగాణ ఇంకా రక్తం ధారపోసేందుకు నెత్తురు లేదు. ఇక్కడి ఆకలిచావులు, ఆత్మహత్యలు కొనసాగించడానికి వీల్లేదు. దీనికి కారణం నీళ్లు, నిధులు ఆంధ్రాలో ఖర్చు చేయడమే. ఇక్కడి వనరులపై నీళ్లపై, నియామకాలపై తెలంగాణ ప్రజలకు నిర్ణయాధికారం వస్తే తప్ప ఈ మారణహోమం చల్లారదని ఇందుకు ప్రత్యేక రాష్ట్రమే ఏకైక మార్గం' అని బలంగా నమ్మాడు. ఈ పనిని సాధించడానికి మేధావులు సంపూర్ణంగా కదలాలని చెప్పడానికి విరామం లేకుండా వారిని ఆ దిశగా ముందుకు సాగేందుకుకు తన వంతు పరితపించారు. 1999 నుండి 2001 వరకు మూడేండ్లపాటు కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో జరిగిన సభలు, సమావేశాల్లో జనార్దన్‌రావు చేసిన ఉపన్యాసాలు అగ్రస్థానంలో నిలిచాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజలు ఏమి కోల్పోయారో, ఎలా కోల్పోయారో వివరించడానికి వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేయడం, విశ్లేషించడం, ఉపన్యాసం ఇవ్వడం, చర్చించడం, నిర్మాణాలు ఏర్పరచడం, సమన్వయ పరిచేందుకు జనార్దన్‌రావు చెమటోర్చారు. మహబూబాబాద్ జిల్లా, మునిగలవీడులో 1955 అక్టోబర్ 12న జన్మించిన ఆయన ల్యబర్తి అమ్మమ్మ ఒడిలో పెరిగి,భవితకు పునాది వేసిన ఓరుగల్లులో పోరాట పటిమను పొంది, ఉన్నత శిఖరానికి చేరి ప్రజల తలలో నాలుకయ్యాడు. తెలంగాణ జనగానమై ఆదివాసీ పల్లె కన్నీరు కారుస్తున్నదని ఊహించిన జనార్దన్‌రావు దూరమై నేటికి ఇరవైనాలుగేండ్లు గడిచాయి. ఆదివాసీల పక్షాన గొంతు వినిపించిన ఆయన ఫిబ్రవరి 27న తెలంగాణ ఆదివాసీ ప్రజలకు దుఃఖం మిగిల్చిన రోజు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయంపై గళం విప్పిన ఆయన నేటి విద్యార్థులు, యువకులకు స్ఫూర్తి ప్రదాత. ఆదివాసీల బతుకుదెరువుల మీద, వారి ఆరోగ్యం మీద, వారిపై జరుగుతున్న అణిచివేతల మీద పోరాటానికి ఆయన ఎన్నడూ వెనుకడుగు వేయలేదు. ఆదివాసీ సమస్యల మీద ఆయనకు గల అవగాహన అనుబంధాన్ని గుర్తించిన కారణంగానే రాజీవ్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫౌండేషన్‌లో దక్షిణ భారతదేశం నుంచి కేవలం జనార్దన్‌రావును మాత్రమే ప్రతినిధిగా ఎంచుకున్నారంటే సామాన్య విషయం కాదు. దేశంలోని అన్ని రాష్ట్రాల ఆదివాసీల సమస్యతో పేగు బంధాన్ని పెంచుకున్న వారైనందున..తన మరణానికి రెండేండ్ల ముందు ఆదివాసీలకు స్వయం ప్రతిపత్తిపై రూపొందించిన ప్రకటన (కోషిమా డిక్లరేషన్)పై సంతకం చేసిన అతికొద్దిమందిలో జనార్దన్‌రావు ఒకడు. 'తెలంగాణ గత 50 ఏండ్లుగా రక్తం ధారపోస్తున్నది. ఈ తెలంగాణ ఇంకా రక్తం ధారపోసేందుకు నెత్తురు లేదు. ఇక్కడి ఆకలిచావులు, ఆత్మహత్యలు కొనసాగించడానికి వీల్లేదు. దీనికి కారణం నీళ్లు, నిధులు ఆంధ్రాలో ఖర్చు చేయడమే. ఇక్కడి వనరులపై నీళ్లపై, నియామకాలపై తెలంగాణ ప్రజలకు నిర్ణయాధికారం వస్తే తప్ప ఈ మారణహోమం చల్లారదని ఇందుకు ప్రత్యేక రాష్ట్రమే ఏకైక మార్గం' అని బలంగా నమ్మాడు. ఈ పనిని సాధించడానికి మేధావులు సంపూర్ణంగా కదలాలని చెప్పడానికి విరామం లేకుండా వారిని ఆ దిశగా ముందుకు సాగేందుకుకు తన వంతు పరితపించారు.

# పాత పద్ధతిలోనే సరఫరా చేయాలని డిమాండ్

**ముత్తకుంట సొసైటీ వద్ద ఆందోళన, రాస్తారోకో**



**సారంగాపూర్/ బోధన్ రూరల్, ఫిబ్రవరి 27 :**

యాసంగి పంటలు సాగుచేస్తున్న రైతులకు యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. సరైన సమయానికి యూరియా అందకపోవడంతో వారిలో ఆవేదన, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. పంటకు యూరియా వేయకపోతే ఎదుగుదల ఉండదని, దీంతో దిగుబడి తక్కువగా వచ్చే ప్రమాదం ఉన్నదని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. యాసంగి పంటలు సాగుచేస్తున్న రైతులకు యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. సరైన సమయానికి యూరియా అందకపోవడంతో వారిలో ఆవేదన, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. పంటకు యూరియా వేయకపోతే ఎదుగుదల ఉండదని, దీంతో దిగుబడి తక్కువగా వచ్చే ప్రమాదం ఉన్నదని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని ముత్తకుంట సొసైటీకి బుధవారం రెండు వందల బస్తాల యూరియా వచ్చింది. సొసైటీ పరిధిలోని ఏడు గ్రామాల రైతులు గురువారం కార్యాలయానికి వచ్చారు. ఇప్పుడు ఉన్న యూరియాను సరఫరా చేస్తామని, మళ్లీ వచ్చిన అనంతరం పంపిణీ చేస్తామని కార్యాలయ సిబ్బంది తెలుపడంతో రైతులు అందుకు అంగీకరించలేదు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకుంటే ఒకబస్తా మాత్రమే వస్తుందని, అది ఎందుకూ సరిపోదని రైతులు సొసైటీ సీఈవో రాముతో ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చిన రెండు వందల బస్తాలను అలాగే ఉంచి, మరో వెయ్యి బస్తాలు తెప్పించి రైతులందరికీ సరఫరా చేయాలని వారు కోరారు. కొందరు సొసైటీ వద్ద ధర్నా చేయగా.. మరికొందరు వర్ని నిజామాబాద్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఎకరానికి రెండు బస్తాల యూరియా ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రం చేస్తామని రైతులు హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఎరాజ్‌పల్లి గోదాం వద్ద నిరసన.. ప్రభుత్వం సరైన సమయంలో యూరియా సరఫరా చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోధన్ మండలంలోని ఎరాస్‌పల్లి గ్రామ గోదాం వద్ద గురువారం ఆ గ్రామ రైతులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. యూరియా ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పంపిణీ చేస్తున్నారో తెలియడం లేదన్నారు. యాప్ గురించి సరైన అవగాహన లేదని, తమ వద్ద ఆండ్రాయిడ్ ఫోన్లు లేవని, ఈ క్రమంలో యూరియా కోసం ఎలా బుక్ చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ నేతల అరాచకాలను అడ్డుకోవాలి



**ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 27:**

నమస్తే ఆర్మూర్ కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో బుధవారం పర్యటించారు. తాను ప్రారంభించిన జనతా గ్యారెజీలో క్రైమ్ నంబర్ 17గా నమోదైన దేవాంగ ఫంక్షన్ హాల్‌ను పరిశీలించారు. కబ్జా కోరల్లో 'ఆర్మూర్ దేవాంగ సంఘం'. మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి. పట్టణంలోని దేవాంగ సామాజిక వర్గం కోసం నిర్మించిన ఫంక్షన్ హాల్ అధికార పార్టీ నేతల కబ్జా కోరల్లో చిక్కుకున్నదని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆరోపించారు. నమస్తే ఆర్మూర్ కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో బుధవారం పర్యటించారు. తాను ప్రారంభించిన జనతా గ్యారెజీలో క్రైమ్ నంబర్ 17గా నమోదైన దేవాంగ ఫంక్షన్ హాల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీ-కన్వెన్షన్ సెంటర్ కాంగ్రెస్ కలెక్షన్ సెంటర్‌గా మారిందని మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం కోసం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న 2వేల గజాల భూమిలో రూ.75 లక్షలతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. ప్రస్తుతం 8 కోట్ల రూపాయల విలువైన ఈ సీ కన్వెన్షన్ సెంటర్‌పై కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి కన్ను పడిందన్నారు. ఎలాగైనా దీన్ని కబ్జా చేయడానికి అద్దె కోసం అని చెప్పి ఆ ఫంక్షన్ హాల్ బాధ్యతను తన అనుంగు శిష్యుడైన భూపెంధర్‌కు అప్పగించాడని తెలిపారు. వినయ్ రెడ్డి కను సన్నల్లోనే భూపెంధర్ ఈసీ కన్వెన్షన్ సెంటర్‌ను కాంగ్రెస్ కలెక్షన్ సెంటర్‌గా, అవినీతి హెడ్ క్వార్టర్‌గా మార్చారని మండిపడ్డారు. వినయ్ రెడ్డి అవినీతి దందా అడ్డూ అదుపులేకుండా కొనసాగుతున్నదని మండిపడ్డారు. గత ప్రభుత్వం వివిధ కుల సంఘాలకు నిర్మించిన ఫంక్షన్ హాళ్లను అధికార పార్టీ నేతలు నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, వినయ్ రెడ్డి అవినీతి బాగోతాలపై విచారణ జరిపించి చిప్పకూడా తినిపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతల అరాచకాలను అడ్డుకునేందుకు కలెక్టర్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన దేవాంగులకు న్యాయం చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## వృద్ధుల కొంప ముంచిన ప్రభుత్వ నిబంధన

**పింఛనుకు దూరమైన 70 ఏళ్ల ముదుసలి**

**చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వైనం**

**పింఛను పునరుద్ధరించాలని వేడుకోలు**



**పార్వతీపురం : (పల్లె వెలుగు దినపత్రిక):**

ఒక రేషన్ కార్డులో ఉన్న ఇద్దరు అర్హులకు పింఛను మంజూరు చేయకూడదన్న ప్రభుత్వ నిబంధన ఆ వృద్ధ దంపతుల పాలిట శాపంగా మారింది. బతకడానికి ఎలాంటి ఆధారం లేక కష్టపడి పని చేయడానికి ఒంట్లో శక్తి లేక కాటికి కాళ్లు చాపుకుని కూర్చున్న సమయంలో ఆ వృద్ధునికి ఫించన్ ఆగిపోయింది. కాయకష్టం చేసుకుని రోజులు గడిపే గిరిజన కుటుంబం వారిది. పార్వతీపురం మండలం డోకిశీల పంచాయతీ కొత్తవలస గ్రామం వారిది. ప్రభుత్వ పింఛను తప్ప బతుకుదెరువుకు ఎటువంటి ఆధారమూ లేదు. 70 ఏళ్లకు పైగా వయస్సున్న ఆ ముదసలి కొర్రా త్రినాధ్‌కు ప్రభుత్వం అందించే వృద్ధాప్య పింఛను ఆసరాగా ఉండేది. అంతా సవ్యంగా సాగుతోందన్న సమయంలో విధి వంచించింది. చేతికి అందొచ్చిన కుమారుడు కళ్ల ముందే కన్నుమూశాడు. కోడలు కొత్తమ్మ భారమూ వృద్ధ దంపతులు త్రినాధ, చిన్నమ్మిపైనే పడింది. ఆర్థిక ఇబ్బందులు దూరమవుతాయన్న ఆశతో వితంతు పింఛను కోసం కోడలు కొత్తమ్మ దరఖాస్తు చేసుకుంది. ఆమెకు పింఛనైతే మంజూరైంది గానీ ఒకే ఇంట్లో (రేషన్ కార్డు) ఇద్దరు లబ్ధిదారులు ఉండకూడదన్న నిబంధన ఆ నిరుపేద కుటుంబానికి శరాఘాతంగా మారింది. వృద్ధుడి పింఛను ఆగిపోయింది. అప్పటి నుంచి అధికారుల వద్దకు తిరిగాడు. వచ్చిన ప్రతి ఒక్కర్నీ ఆపి మరీ, తన పింఛను ఆగిపోయిందంటూ వాపోయాడు. చివరికి మనోవేదనకు గురై, బతుకు భారమై.. పూర్తిగా మంచాన పట్టాడు. లేవలేడు. కూర్చోలేడు.. మాట్లాడనూలేడు. ఆయన భార్య చిన్నమ్మి కూడా వృద్ధురాలే. పింఛను లబ్ధి కోసం కనీసం తన దరఖాస్తునూ పరిగణనలోకి తీసుకోవడం లేదని వాపోతోంది. కోడలు ఉన్న రేషన్ కార్డుతో విడిపోయినప్పటికీ.. వీరి ఆవేదనను మాత్రం అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. వీరి దీనస్థితి చూసి అప్పుడప్పుడు కొంతమంది దాతలు స్పందిస్తున్నారు. నిత్యావసరాలు అందిస్తున్నారు. తమకు పెన్షన్ వస్తే మందుల ఖర్చులకైనా పనికొస్తాయని లేవలేని స్థితిలో ఉన్న తన భర్తను చూపిస్తూ చిన్నమ్మి రోదిస్తోంది. 70ఏళ్ళ పైబడిన త్రినాధకు వృద్ధాప్య ఫించన్ మంజూరైంది. కొడుకు, కోడలు కష్టపడి సంపాదించిన డబ్బుతో నలుగురూ జీవనం సాగించేవారు. ఇంతలో త్రినాధకొడుకు మరణించడం కుటుంబానికి ఆశనిపాతంలా పరిణమించింది. కోడలు వితంతువు కావడంతో ఆమెకు ఫించన్ మంజూరవుతుందని ఆశతో దరఖాస్తు చేసుకున్నారు. ఒకే రేషన్ కార్డు లో నలుగురు వున్న కారణంగా కోడలు కి వితంతు ఫించన్ మంజూరైంది.కానీ వద్దుడైన తిరునాధ పింఛనుఏ8 ప్రభుత్వం నిలిపివేసింది. ఒకే కార్డులో ఉన్న రెండు కుటుంబాలకు రెండు పింఛన్లు మంజూరు కావనే విషయం తెలియకపోవడంతో వృద్ధుడికి నష్టం జరిగింది. ఇది తెలిసిన తర్వాత కోడలిని వేరుచేసి కొత్త కార్డు మంజూరైనా త్రినాధకు ఫించన్ మంజూరు కాలేదు. దీంతో ఈ వృద్ధుల జీవనం ప్రశ్నార్థకంగా మారింది. ఇద్దరూ పని చేసే స్థితిలో లేకపోవడంతో ఎవరో చేసిన సాయం పైనే ఆధారపడి బతుకుతున్నారు. ఇలాంటి వృద్దులకు వెంటనే ఫించన్ మంజూరు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## అధికార పక్ష సభ్యులే చర్చను అడ్డుకోవడం సరికాదు

**మంత్రి పయ్యావులవి సత్యదూరమైన ఆరోపణలు**

**శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు**



**అమరావతి బ్యూరో :**

అధికార పక్ష సభ్యులే సభను అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదని శాసన మండలి ఛైర్మన్ కె మోషేన్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం శాసన మండలి ప్రారంభమైన వెంటనే ఛైర్మన్ మాట్లాడుతూ.. శాసన మండలిలో గురువారం తిరుపతి లడ్డూ ప్రసాదం చర్చను అధికార పక్షం అడ్డుకోవడం విచారకరమన్నారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లడ్డూ ప్రసాదం అంశంపై చర్చ జరగకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రశ్నోత్తరాలను జరిపించాలని అడిగారని, ఈ సమయంలోనే మంత్రి తనపై కొన్ని సత్యదూరమైన ఆరోపణలు చేశారని అన్నారు. స్వల్పకాలిక చర్చ కోసం జరిగే సన్నాహక చర్యల్లో భాగంగా సెక్రటరీ జనరల్.. సంబంధిత ముఖ్య కార్యదర్శికి సంబంధిత అంశంపై పంపిన నోట్స్ ప్రతిని చూపుతూ సభలో స్టేట్‌మెంట్‌కు ఛైర్మన్ అంగీకరించారని నమ్మబలికే ప్రయత్నం చేసి సభను మంత్రి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారన్నారు. ఇరు పక్షాల సభ్యులు సభా గౌరవాన్ని పెంపొందేలా నడుచుకోవాలని సూచించారు. సభ ముందుకు రెండు బిల్లులు. అసెంబ్లీలో ఆమోదం పొందిన ఎస్ట్సెన్‌మెంట్ ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ సవరణ బిల్లూ2026, ఎపి గ్రామ, వార్డు సచివాలయాల సవరణ బిల్లు–2026ను శాసన మండలి ఛైర్మన్ తీసుకొచ్చారు.

# రైతన్న కన్నీటి సొమ్ము ఏమైంది

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నిలదీత!**

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27**

గత ఏడాది అకాల వడగళ్ల వానకు సర్వం కోల్పోయి కన్నీరు మున్నీరవుతున్న రైతన్నల నష్టపరిహారం నిధులు ఏమయ్యాయి? ఆ నిధులను ఏ విధంగా ఆపారు? ఎక్కడ దాచారు? దీనిపై ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలి" అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.ఆ డబ్బులు ఎటు పోయాయి?: వడగళ్ల వాన వల్ల పంటలు నాశనమై రైతులు వీధిన పడితే, ఆదుకోవాల్సిన ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. నిధులు విడుదలయ్యాయని, చెక్కుల రూపంలో ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి నేటికి ఏడాది గడుస్తున్నా.. ఆ డబ్బులు ఏమైపోయాయో ఎందుకు చెప్పడం లేదు? రైతన్న కన్నీటి సొమ్ముతో ఆడుకుంటారా?: ఆకాశం నుంచి పడ్డ వడగళ్లు రైతన్న నోటికాడి కూడును లాక్కుంటే, ఇప్పుడు ప్రభుత్వం వారు ప్రకటించిన పరిహారాన్ని ఆపి



రైతుల పొట్ట కొడుతోంది. రైతు కన్నీరు పెడితే రాజ్యం చల్లగా ఉండదు.జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గారు, జిల్లా పరిపాలన అధికారిగా కలెక్టర్ రైతులకు జవాబు చెప్పాలి. ఆ నిధులు ఏ కారణంతో ఆగిపోయాయో, ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయో స్పష్టమైన వివరణ ఇవ్వాలి. రైతన్నలారా, ఇది మన హక్కు.. ఎవరి భిక్ష కాదు. మన కళ్ల ముందే పంట నాశనమైతే ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. మన కన్నీటి సొమ్మును ఆపే హక్కు ఎవరికీ లేదు. మనకు రావలసిన పరిహారం మన



చేతికి అందే వరకు ఈ పోరాటం ఆగదు రండి కదలి రండి అని రైతన్నలకు పిలుపునిచ్చారు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం నిధులపై తక్షణమే వివరణ ఇవ్వాలి. విడుదలైన నిధులు ఎక్కడ ఆగిపోయాయో వివరాలు బయటపెట్టి, వెంటనే ఆ చెక్కులను రైతులకు పంపిణీ చేయాలి. లేనిపక్షంలో ములుగు జిల్లా రైతాంగంతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని, న్యాయం జరిగే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కాకులమర్రి లక్ష్మణ్ బాబు హెచ్చరించారు.

# రైతులకు అందని రైతు భరోసా!

**మండల ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు అల్వాల్ యాదవ్**

**వెల్దండ ఫిబ్రవరి 27 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మండల కేంద్రంలో ఉప సర్పంచ్ల సంఘం మండల ఉపాధ్యక్షులు, బండోనిపల్లి ఉపసర్పంచ్ అల్వాల్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమయానికి సర్కారు సాయం అందక రైతులు నాట్లు వేసే సమయంలో దళారుల వద్ద అధిక ధరలకు తెచ్చి అప్పుల పాలవుతున్నారని మండిపడ్డారు. మునిసిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రైతుల ఖాతాలో రైతుబంధు నిధులు జమ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదని శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో విమర్శించారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ. 15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని, సెప్టెంబర్ మాసంలో వేయాల్సిన డబ్బులు ఫిబ్రవరి వచ్చినా వేయకపోవడంతో అన్నదాతలు ఎదురుచూస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు రైతు




భరోసా, ఉపాధి కూలీలకు ఆత్మీయ భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క నోటిఫికేషన్ జారీ కాలేదు

**రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిరుద్యోగుల ఆగ్రహం**

**నిజామాబాద్, ఫిబ్రవరి 27 పల్లె వెలుగు**

నిరుద్యోగుల ఆశలను కాంగ్రెస్ సర్కార్ తుంచేస్తోంది. నేడు, రేపు అంటూ 27 నెలలుగా మాయ మాటలు చెబుతూ వస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క నోటిఫికేషన్ జారీ కాలేదు. గత ప్రభుత్వంలో వెలువడిన ఉద్యోగ నియామక ప్రక్రియనే కొనసాగించి చేతులు దులుపుకున్నది. తూతూ మంత్రంగా వివిధ కార్పొరేషన్‌లలో ఒకట్రెండు నోటిఫికేషన్లు ఇచ్చినప్పటికీ వాటికి అతీగతీ లేకుండా పోయింది. కాంగ్రెస్ హయాంలో కేసీఆర్ జారీ చేసిన నోటిఫికేషన్లకు ఫలితాలు అందించి తమ ఘనతగానే డాంభికాలు చెప్పుకుంటోంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతో పాటుగా సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సైతం 70వేల ఉద్యోగాలిచ్చామంటూ ప్రచారం చేసుకుంటూ నిరుద్యోగ యువతను గందరగోళంలో నెట్టి వేస్తున్నాడు. అధికారంలోకి వస్తే టీజీపీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ఇచ్చింది. తెలంగాణ అంతటా ఎన్నికల ప్రచారంలో యూత్‌ను ఆకట్టుకునేందుకు లేనిపోని అవాస్తవాలు రంగరించి చెప్పింది. సీన్ కట్ చేస్తే అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ అతీగతీ లేదు. ప్రశ్నిస్తే దాడులు, పోలీస్ కేసులతో పాటుగా నిరుద్యోగులను జైళ్లకు పంపుతూ పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తోంది. కాంగ్రెస్ పాలనలోని వైఫల్యాలపై యువత తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. మాటలకే పరిమితం..కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత మరో ఆర్థిక సంవత్సరం కాల గర్భంలో కలువనుంది. 2025–26లో నిరుద్యోగ భర్తీ లేకుండానే ముగింపునకు చేరింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం జాబ్ క్యాలెండర్ అనుసరించి 13 నుంచి 20 నోటిఫికేషన్లు విడుదల చేయాల్సి ఉంది. కానీ ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ జారీ కాలేదు. నియామకాలు లేకపోవడం వల్ల పరోక్షంగా ప్రభుత్వ ఉద్యోగులకు నష్టం జరుగుతోంది. వారికి రావాల్సిన ప్రమోషన్లు ఆగి పోతున్నాయి. నిరుద్యోగ భృతి విధానాన్ని రూపొందించడంలోనూ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోవడం లేదు. ప్రతి నిరుద్యోగ యువకుడికి నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతిని అందిస్తామని హామీ ఇచ్చింది. ఏడు జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. స్కిల్ సెంటర్ల ఏర్పాటు పత్తా లేదు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ధ్యేయం ఆచరణకు దూరంగా ఉండిపోయింది. విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు, రూ.10లక్షల వరకు వడ్డీ లేని రుణాల భరోసా వంటి హామీలు నీటిపై రాతల్లాగా మారాయి. ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ఉచిత వైఫై, యూనివర్సిటీల రీసెర్చ్ స్కాలర్స్‌కు నెలకు రూ.10వేల ఫెలోషిప్ వంటి హామీల అమలుపై నీలినీడ అలుముకుంది. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు పొందడంలో ఆలస్యం, క్యాడర్ స్ట్రెంత్ విభజనపై స్పష్టత లేకపోవడం, విభాగాల పునర్వ్యవస్థీకరణ జరగకపోవడం వంటి కారణాలతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. రగులుతోన్న యువత.. ఒకే సంవత్సరం 2లక్షలు ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీ ప్రసంగాలకే పరిమితమైంది. సీన్ కట్ చేస్తే అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ అతీగతీ లేదు. ప్రశ్నిస్తే దాడులు, పోలీస్ కేసులతో పాటుగా నిరుద్యోగులను జైళ్లకు పంపుతూ పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తోంది. ఉద్యోగాల భర్తీపై స్పష్టత లేక పోవడమే కాకుం డా వివిధ శాఖల్లో ఇప్పటికే ఖాళీగా ఉన్న వేలాది పోస్టుల కూ నియామక ప్రక్రియ మొదలవ్వలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 2024 చివ రి నాటికి 9వేల మంది ఉద్యోగ విరమణ పొందగా 2025 ఆర్థిక సంవత్సరం చివరికి మరో 9వేల మంది రిటైర్డ్ అయ్యారు. 2026 ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి మరో 10వేల మంది రిటైర్డ్ అవుతున్నారు. వేలల్లో ఖాళీలు ఏర్పడినప్పటికీ కొత్తగా ఒక్క జాబ్ నోటిఫికేషన్ జారీ చేయడం లేదు. ప్రతి ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల ఖాళీలతో కూడిన జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సెప్టెంబర్ 17 నాటికి నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించినప్పటికీ గాలి మాటలే అయ్యాయి. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు పొందడంలో ఆలస్యం, క్యాడర్ స్ట్రెంత్ విభజనపై స్పష్టత లేకపోవడం, విభాగాల పునర్వ్యస్థీకరణ జరగకపోవడం వంటి కారణాలతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ఉచిత వైఫై,




యూనివర్సిటీల రీసెర్చ్ స్కాలర్స్‌కు నెలకు రూ.10వేల ఫెలోషిప్ వంటి హామీల అమలుపై నీలినీడ అలుముకుంది. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు పొందడంలో ఆలస్యం, క్యాడర్ స్ట్రెంత్ విభజనపై స్పష్టత లేకపోవడం, విభాగాల పునర్వ్యవస్థీకరణ జరగకపోవడం వంటి కారణాలతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. రగులుతోన్న యువత.. ఒకే సంవత్సరం 2లక్షలు ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీ ప్రసంగాలకే పరిమితమైంది. సీన్ కట్ చేస్తే అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ అతీగతీ లేదు. ప్రశ్నిస్తే దాడులు, పోలీస్ కేసులతో పాటుగా నిరుద్యోగులను జైళ్లకు పంపుతూ పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తోంది. ఉద్యోగాల భర్తీపై స్పష్టత లేక పోవడమే కాకుం డా వివిధ శాఖల్లో ఇప్పటికే ఖాళీగా ఉన్న వేలాది పోస్టుల కూ నియామక ప్రక్రియ మొదలవ్వలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 2024 చివ రి నాటికి 9వేల మంది ఉద్యోగ విరమణ పొందగా 2025 ఆర్థిక సంవత్సరం చివరికి మరో 9వేల మంది రిటైర్డ్ అయ్యారు. 2026 ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి మరో 10వేల మంది రిటైర్డ్ అవుతున్నారు. వేలల్లో ఖాళీలు ఏర్పడినప్పటికీ కొత్తగా ఒక్క జాబ్ నోటిఫికేషన్ జారీ చేయడం లేదు. ప్రతి ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల ఖాళీలతో కూడిన జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సెప్టెంబర్ 17 నాటికి నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించినప్పటికీ గాలి మాటలే అయ్యాయి. ఈ వర్గాలకు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేయకుండా పక్కన పడేసింది. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు పొందడంలో ఆలస్యం, క్యాడర్ స్ట్రెంత్ విభజనపై స్పష్టత లేకపోవడం, విభాగాల పునర్వ్యవస్థీకరణ జరగకపోవడం వంటి కారణాలతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

# తెలుగు రాష్ట్రాల్లో, శనగ రైతుల సంక్షోభం

**ఫిబ్రవరి 27 పల్లె వెలుగు**

తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాలలో శనగ ఒక వాణిజ్య పంటగా మారింది. నల్ల బర్లీ పొగాకు, పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులు శనగ వైపు మొగ్గు చూపారు. సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వలన పీకల లోతు కష్టాల్లో మునిగిపోయారు. ఏ పంట వేయాలో తెలియక, ప్రత్యామ్నాయ పంటలు లేక రైతులు అయోమయంలో వున్నారు. నల్ల బర్లీ పొగాకు నిషేధం నేపథ్యంలో అత్యధికంగా రైతులు శనగ పంటను సాగు చేశారు. ధరల పతనం దిగుమతి సుంకాల దెబ్బ.. క్వింటాలు శనగలకు 5,875 రూపాయల కనీస మద్దతు ధరకు మార్క్ ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. శనగలను కొంటామన్న నిర్ణయం సంతోషాన్ని కలిగించింది. కానీ ఎన్ని శనగలు కొంటారు? కోల్డ్ స్టోరేజ్‌లో వున్న శనగల మాటేమిటి? మొత్తంగా కొంటారా? లేక దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తారా? విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తున్న రైతులకు నగదు ప్రోత్సాహకాల సంగతేమిటి? విదేశీ శనగల దిగుమతులను ఆపేసి వ్యవసాయాన్ని, రైతు రక్షణకు తీసుకునే చర్యలు చాలా అవసరం. వ్యవసాయ రక్షణకు తీసుకునే చర్యలపై దీర్ఘకాలిక ప్రణాళిక కావాలి. పోషకాహార లోపం-పంపిణీ వైఫల్యం పప్పుధాన్యాలలో శనగ అతి ముఖ్యమైన పంట. ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగలు ఇప్పుడు ధర లేక రైతులను దివాళా తీయిస్తున్నాయి. రైతులను కష్టాలపాలు చేస్తున్నాయి. ఆహారంలో పప్పుధాన్యాల అవసరం ఎక్కువగానే ఉన్నది. శరీర నిర్మాణంలో ప్రొటీన్ అవసరం గురించి డాక్టర్లు నొక్కి చెప్తున్నారు. రైతులు కష్టపడి కావాల్సినంత పండిస్తున్నారు. పప్పుధాన్యాల పంపిణీ సరిగ్గా లేక అందరికీ అందనందున "ప్రొటీన్ క్యాలరీ మాల్‌న్యూట్రిషన్" దాపురిస్తున్నది. ఒకపక్క గోడౌన్లలో శనగలు పుచ్చిపోతుంటే మరోపక్క పేద వారికి పప్పుధాన్యాలు అందటంలేదు. రేషన్ షాపుల ద్వారా శనగలను పంపిణీ చేస్తే ఇటు రైతులకు అటు పేద ప్రజలకు మేలు జరుగుతుంది. దేశీయ ఉత్పత్తి సరిపోయినంత ఉంది. కానీ విదేశీ ప్రభుత్వాలను తృప్తిపరచటానికి విదేశీ శనగలను దిగుమతి చేస్తున్నారు. ఇక్కడ పండే పంటలు అమ్ముడు పోవటంలేదు. రేటు రావటం లేదు. రైతులు అప్పులపాలవుతున్నారు. పెరుగుతున్న ఖర్చులు తగ్గుతున్న ధరలు. ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో విస్తారంగా శనగ పంటను సాగు చేస్తున్నారు. మిగతా పంటలతో పోలిస్తే శనగ సాగు కాస్త సులభంగానే జరుగుతుంది. శనగలకు ఉత్తరాదిన డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. మన రాష్ట్రంలో 2.8 లక్షల హెక్టార్లలో శనగ పంట సాగవుతున్నది. దాదాపు 4 లక్షల టన్నుల శనగల ఉత్పత్తి జరుగుతుంది. దేశం మొత్తం మీద 115 నుండి 120 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి అవుతున్నదని అంచనా. మన దేశ ప్రజల అవసరాలకు 120 లక్షల టన్నుల శనగలు సరిపోతాయంటున్నారు. అయితే అవసరానికి మించి నిల్వలు ఉన్నాయి. అమ్ముడుపోక కోల్డ్ స్టోరేజీలలో శనగలు ఎన్ని ఉన్నాయో లెక్కే లేదు. కోల్డ్ స్టోరేజీలలో వున్న శనగల లెక్క ప్రభుత్వం బయటకు తీయాలి. వాటిని గిట్టుబాటు ధరకు కొనుగోలు



చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. భూసారం క్షీణించడం వలన, వాతావరణంలో మార్పుల వలన, దిగుబడులు తగ్గిపోతున్నాయి. విత్తనాలు, ఎరువులతో సహా వ్యవసాయ ఖర్చులన్నీ పెరిగిపోతున్నాయి. రైతులు దివాళా తీస్తున్నారు. ప్రభుత్వాలు మరోపక్క దిగుమతి సుంకాన్ని తగ్గించి, విదేశీ దిగుమతులను పోత్సహిస్తున్నాయి. విదేశాల నుండి అధికంగా దిగుమతులు చేయటంతో ఇక్కడి శనగ రైతుల కష్టాలు పెరుగుతున్నాయి. ఎకరానికి దిగుబడి 10 క్వింటాళ్ళ నుండి ఆరేడు క్వింటాళ్ళకు పడిపోయింది. గత సంవత్సరం ఎర్ర శనగలు క్వింటాలు రేటు రూ.7,200 ఉంటే ఇప్పుడు దళారులు రూ.5000 కన్నా తక్కువకు అడుగుతున్నారు. తెల్ల శనగలు పోయిన సంవత్సరం రూ.10,200 వుంటే ఇప్పుడు రూ.5,600కు అడుగుతున్నారు. బోల్డు శనగలు గత ఏడాది రూ.15,000 ఉంటే ఇప్పుడు అడిగేవారే లేరు. సుంకాల రద్దు- రైతుకు ఉరి 2017-18 సంవత్సరాలలో శనగ దిగుమతులపై 40 శాతం ఉన్న దిగుమతి సుంకం 10 శాతానికి తగ్గిస్తూ వచ్చారు. దేశీయ శనగల ఉత్పత్తి తగ్గిపోవడం వలన, 2024 మే నుంచి 2025 మార్చి వరకు పూర్తిగా దిగుమతి సుంకాలను రద్దు చేశారు. ఉత్పత్తి పుంజుకున్న తర్వాత 2025 ఏప్రిల్ నుండి 10 శాతం సుంకాలను మరల అమలులోకి తెచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, రికార్డు స్థాయిలో 15 లక్షల టన్నుల శనగలను దిగుమతి చేసుకున్నారు. విదేశాలలో రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు కూడా ఎక్కువగా వుండటం వలన ఉత్పత్తి ధర తక్కువగా ఉంటుంది. మన రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు లేవు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. అప్పులు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవడం వల్ల మన రైతులకు అప్పులు, వడ్డీలు పెరిగిపోతున్నాయి. ఏళ్ల తరబడి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వలు వుంచటం వలన క్వింటాలుకు రూ.150 కడుతూ ఉండాలి. బయట గోడౌన్లలో పెడదామంటే శనగలు పుచ్చిపోతున్నాయి. శీతల గిడ్డంగులలో ఖాళీ లేదు. ఒకపక్క పేరుకుపోతున్న శనగలు. మరో పక్క అప్పులు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు దివాలా తీస్తున్న తరుణంలో ఏ పంట వేయాలో తెలియని పరిస్థితులలో, కొద్దిగా డబ్బులు వస్తాయనే ఆశతో నల్ల బర్లీ పొగాకును సాగు చేశారు. నల్ల బర్లీ పొగాకు 15-18 వేల రూపాయల వరకు ధర వచ్చింది. పొగాకు కంపెనీలు, ప్రభుత్వం కలిసి క్వింటాల్ నల్ల బర్లీ పొగాకు రేట్లను రూ.12000-9000-6000గా తగ్గించి నిర్ణయించి రైతులకు అన్యాయం చేశాయి. ఈ సంవత్సరం అసలు నల్ల బర్లీ పొగాకు సాగు చేయడాన్ని నిషేధించారు. పత్తికి ధర లేదు. విదేశాల నుండి ఎటువంటి అడ్డంకులు లేకుండా పత్తిని దిగుమతి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంట ఏమిటో ప్రభుత్వం చెప్పదు. ధైర్యం చేసి పంట పండించే సమయానికి అమెరికా నుంచి దిగుమతులు వెల్లువలా వచ్చి పడతాయి. రెండు సంవత్సరాల నుండి ఏ పంటకూ సరైన ధర లేదు. కోల్డ్ స్టోరేజ్‌లో దాచిపెట్టటానికి ఖాళీలు లేవు. దిగుబడి కూడా తగ్గిపోయింది. 2024-25 సంవత్సరంలో 15 లక్షల టన్నుల శనగలను దిగుమతి చేసుకున్నారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 15 లక్షల క్వింటాళ్ల శనగలు కోల్డ్ స్టోరేజ్‌లో స్టాక్ నిండుగా ఉన్నా విదేశీ శనగలను దిగుమతి చేశారు. ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగ సాగు ఇప్పుడు కళ్ళ నీళ్లు తెప్పిస్తున్నది. బయట తెచ్చిన అప్పుల వడ్డీ పెరిగిపోతున్నది. వ్యవసాయ ఖర్చులకి, ఇంటి ఖర్చులకి చేతిలో డబ్బులు లేవు. బ్యాంకర్లు, అప్పులవాళ్ళు అప్పులు ఇవ్వడం మానేశారు. ప్రభుత్వం సహాయం చేస్తే బయటపడవచ్చు. ఎక్కువగా వుండటం వలన ఉత్పత్తి ధర తక్కువగా ఉంటుంది. మన రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు లేవు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. అప్పులు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవడం వల్ల మన రైతులకు అప్పులు, వడ్డీలు పెరిగిపోతున్నాయి. ఏళ్ల తరబడి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వలు వుంచటం వలన క్వింటాలుకు రూ.150 కడుతూ ఉండాలి. బయట గోడౌన్లలో పెడదామంటే శనగలు పుచ్చిపోతున్నాయి. శీతల గిడ్డంగులలో ఖాళీ లేదు. ఒకపక్క పేరుకుపోతున్న శనగలు. మరో పక్క అప్పులు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు దివాలా తీస్తున్న తరుణంలో ఏ పంట వేయాలో తెలియని పరిస్థితులలో, కొద్దిగా డబ్బులు వస్తాయనే ఆశతో నల్ల బర్లీ పొగాకును సాగు చేశారు. నల్ల బర్లీ పొగాకు 15-18 వేల రూపాయల వరకు ధర వచ్చింది. పొగాకు కంపెనీలు, ప్రభుత్వం కలిసి క్వింటాల్ నల్ల బర్లీ పొగాకు రేట్లను రూ.12000-9000-6000గా తగ్గించి నిర్ణయించి రైతులకు అన్యాయం చేశాయి. ఈ సంవత్సరం అసలు నల్ల బర్లీ పొగాకు సాగు చేయడాన్ని నిషేధించారు. పత్తికి ధర లేదు. విదేశాల నుండి ఎటువంటి అడ్డంకులు లేకుండా పత్తిని దిగుమతి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంట ఏమిటో ప్రభుత్వం చెప్పదు. ధైర్యం చేసి పంట పండించే సమయానికి అమెరికా నుంచి దిగుమతులు వెల్లువలా వచ్చి పడతాయి. రెండు సంవత్సరాల నుండి ఏ పంటకూ సరైన ధర లేదు. కోల్డ్ స్టోరేజ్‌లో దాచిపెట్టటానికి ఖాళీలు లేవు. దిగుబడి కూడా తగ్గిపోయింది. 2024-25 సంవత్సరంలో 15 లక్షల టన్నుల శనగలను దిగుమతి చేసుకున్నారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 15 లక్షల క్వింటాళ్ల శనగలు కోల్డ్ స్టోరేజ్‌లో స్టాక్ నిండుగా ఉన్నా విదేశీ శనగలను దిగుమతి చేశారు. ఇప్పుడు ఏం చేయాలంటే రైతుల దగ్గర ఉన్నటువంటి సరుకు మొత్తం కొనుగోలు చేయాలి. రైతులు అమ్మకానికి తెచ్చిన శనగలకు ఆంక్షలు పెట్టకుండా కొనాలి. నిబంధనలను సడలించాలి. కనీస మద్దతు ధర అంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసినట్లుగా ఖర్చులకు 50 శాతం కలిపి చెల్లించాలి. ఇదివరకు లాగా విదేశీ దిగుమతులపైన 40 శాతం దిగుమతి సుంకాన్ని విధించాలి. అలా చేస్తేనే దేశంలో ఉత్పత్తి అయిన శనగకు డిమాండ్ ఉంటుంది. విదేశీ శనగల దిగుమతులను ఆపేయాలి. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడానికి, రైతు రక్షణకు తీసుకునే చర్యలను ప్రకటించి అమలు పరచాలి. రైతు రక్షణ చర్యల అమలుకు రైతులు సమైక్యంగా ఉద్యమించాలి.

# సమస్యలపై పంచాయతీ కార్మికుల ఆందోళన

**-కాకినాడ ,ఫిబ్రవరి 27 పల్లె వెలుగు**

సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. యూనియన్ నాయకుడు సిహెచ్.అజరుకుమార్‌పై హెడ్ కానిస్టేబుల్ పౌలు దాడి చేయడంతో కార్మికులు ఆగ్రహంతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, సిఐటియు రూరల్ కార్యదర్శి టి.రాజా, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు సిహెచ్.అజరు కుమార్, పెంకే వీరభద్రరావు, ఎం.వెంకటరమణ మాట్లాడుతూ నాయకులపై అరాచకంగా ప్రవర్తించిన హెడ్ కానిస్టేబుల్ పౌలును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశ్శారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్‌ను యూనియన్ ప్రతినిధివర్గం కలిసి జిల్లాలో పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, రూ.21 వేల జీతం ప్రభుత్వం చెల్లించాలని, గత పోరాటాల ఫలితంగా ఇచ్చిన ప్రభుత్వ జిఒలను అమలు చేయాలని,




టెండర్ల విధానం రద్దు చేయాలని, వివిధ పంచాయతీల్లో బకాయిలు ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని, స్వచ్ఛ భారత్ అని, పరిసరాల పరిశుభ్రత అని వివిధ రకాల పనులు చేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీవించడానికి సరిపడే జీతాలు ఇవ్వడం లేదని, ఇంద్రపాలెం, తూరంగి, రమణయ్యపేట తదితర పంచాయతీల్లో నెలల తరబడి జీతాలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఏడేళ్ల నుంచి వేతనాలు పెంచకపోతే ఎలా బతకాలని ప్రశ్నించారు. దీక్షా శిబిరం నుంచే సిఎంకు పోస్ట్ కార్డులు రాసి పంపిస్తున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావతి తెలిపారు. రెండో రోజు శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపచేశారు. ఈ దీక్షా శిబిరంలో ధనలక్ష్మి, ఎన్.రాణి, వీరమణి, శుభరత్నం, సుజాత, సిహెచ్.రత్నం, వరలక్ష్మి, మచ్చా భవాని, శ్రీలక్ష్మి, భులక్ష్మి, చామంతి, సుధ పాల్గొన్నారు. అప్పులతో జీవిస్తున్నామని, సంక్షేమ చర్యలు ఏమీ అమలు కావడం లేదని తెలిపారు. దీనిపై త్వరలో సమావేశం అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్‌ను యూనియన్ ప్రతినిధివర్గం కలిసి జిల్లాలో పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, రూ.21 వేల జీతం ప్రభుత్వం చెల్లించాలని, గత పోరాటాల ఫలితంగా ఇచ్చిన ప్రభుత్వ జిఒలను అమలు చేయాలని, టెండర్ల విధానం రద్దు చేయాలని, వివిధ పంచాయతీల్లో బకాయిలు ఉన్న జీతాలను వెంటనే నిర్వహిస్తామని జెసి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్.విజరు కుమార్, వి.చంద్రరావు, వి.మారేష్, ఎం.రాజు, వి.రమేష్, ఎం.అప్పారావు, ఎన్.నాగేంద్ర, సత్తిబాబు, ఎన్.పేరమ్మ, ఆదర్శ, కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామ-వార్డు సచివాలయ వ్యవస్థపై పీపుల్స్ పల్స్

**ఫిబ్రవరి 27 పల్లె వెలుగు**



ప్రమాదంలో గ్రామ వార్డు సచివాలయాలు. ఆంధ్రప్రదేశ్ పరిశోధనా సంస్థ నిర్వహించిన సమగ్ర క్షేత్ర స్థాయి సర్వే ఫలితాలను ఇటీవల విడుదల చేసింది. 2025 డిసెంబర్ 1 నుండి 2026 జనవరి 20 మధ్య నిర్వహించిన ఈ అధ్యయనం, ఉత్తరాన ఇచ్ఛాపురం నుండి దక్షిణాన తడ వరకు తీర ప్రాంత గ్రామాలు, రాయలసీమ జిల్లాలు, మారుమూల గిరిజన తండాలతో సహా రాష్ట్రవ్యాప్తంగా సాగింది. పరిశోధనా బృందం సచివాలయ సిబ్బంది, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, లబ్ధిదారులు, సామాన్య పౌరులతో సహా 1,200 మందికి పైగా భాగస్వాములతో ముఖాముఖి నిర్వహించింది. ప్రాథమిక సమాచారం, రికార్డుల పరిశీలన, లోతైన ఇంటర్వ్యూల ఆధారంగా రూపొందించిన ఈ ఐదు అధ్యాయాల నివేదిక, 2019లో గొప్ప ఆశలతో ప్రారంభమై, ప్రస్తుతం తన అసలు లక్ష్యం నుండి పక్కకు దారితప్పిన వ్యవస్థపై నిష్పాక్షికమైన అంచనాను అందిస్తున్నది. వాగ్దానం వర్సెస్ క్షేత్రస్థాయి వాస్తవికత.. మహాత్మా గాంధీ ఆశయమైన గ్రామ స్వరాజ్య సాధనలో గ్రామ-వార్డు సచివాలయ వ్యవస్థ ఒక విప్లవాత్మక అడుగుగా భావించబడింది. బహుళ శాఖల పరిపాలనను ప్రజల ఇంటి దగ్గరకే తీసుకురావడం, సంక్షేమ పథకాల పంపిణీలో పారదర్శకత, అవినీతి నిర్మూలన, స్థానిక ఉపాధి కల్పన, గ్రామ సభలు, పంచాయతీ రాజ్ సంస్థలకు పాలనను జవాబుదారీగా చేయడం దీని ముఖ్య ఉద్దేశం. ప్రారంభంలో, ఈ వ్యవస్థ స్పష్టమైన ప్రయోజనాలను అందించింది. 15,000 పైగా సచివాలయాలు ఏర్పాటయ్యాయి. ఇందులో 1.34 లక్షల మందికి పైగా సిబ్బంది, 2.52 లక్షల మంది వాలంటీర్లు పనిచేశారు. పెన్షన్లు నేరుగా ఇంటికే అందాయి, సర్టిఫికెట్లు వేగంగా జారీ అయ్యాయి. అనేకమంది గ్రామీణ యువతకు ప్రభుత్వ అనుబంధ ఉద్యోగాలు లభించాయి. మొదటి రెండు మూడు ఏళ్ల పాటు ఈ వ్యవస్థ విస్తృత ప్రజాదరణ పొందింది. అయితే, మా సర్వే ప్రకారం ఈ వ్యవస్థ క్రమంగా బలహీనపడింది. ప్రధానాంశాలు ఈ విధంగా ఉన్నాయి. సిబ్బందిపై ఒత్తిడి, మానసిక ఆరోగ్య సంక్షోభం 1.10 లక్షల మందికి పైగా రెగ్యులరైజ్డ్ ఉద్యోగులు వారానికి 48 గంటల కంటే ఎక్కువ సమయం పని చేస్తున్నారు. పొంతన లేని విధులు, అంతులేని సర్వేలు, ఫేషియల్ రికగ్నిషన్ హాజరులో సాంకేతిక లోపాలు, రాజకీయ జోక్యం విస్తృత అసహనానికి దారితీశాయి. తీవ్ర ఒత్తిడి, డిప్రెషన్ కారణంగా 2025లోనే సచివాలయ సిబ్బందిలో సుమారు 10 ఆత్మహత్యలు లేదా ఆకస్మిక మరణాలు నమోదయ్యాయి. వాలంటీర్ల శూన్యత. 2024లో వాలంటీర్ వ్యవస్థను హఠాత్తుగా రద్దు చేయడం వల్ల చివరి మైలు వరకు సేవలు అందించడంలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒకప్పుడు ఇంటికే వచ్చే పెన్షన్లు, దరఖాస్తుల కోసం ఇప్పుడు పౌరులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఇది జాప్యానికి, అసౌకర్యానికి కారణమవుతోంది. పౌరుల అసంతృప్తి హామీ ఇచ్చిన 72 గంటల పరిష్కార గడువు ఎక్కడా అమలు కావడం లేదు. సచివాలయాలు సమస్యల పరిష్కార కేంద్రాలుగా కాకుండా, కేవలం దరఖాస్తుల సేకరణ కేంద్రాలుగా మిగిలిపోయాయి. గ్రామీణ ప్రజలు తమ సమస్యల కోసం తరచూ జిల్లా కలెక్టరేట్లు లేదా ముఖ్యమంత్రి ప్రజా దర్బార్లను ఆశ్రయిస్తున్నారు. రాజకీయ ఉదాసీనత. ఎన్నికైన ప్రతినిధులు తమను పక్కన పెట్టినట్లు భావిస్తున్నారు. సచివాలయాలు తమకు సహకరించే సంస్థలుగా కాకుండా, సమాంతర అధికార కేంద్రాలుగా మారాయని వారు పేర్కొంటున్నారు. గ్రామసభ నిర్ణయాలు ఆచరణలోకి రావడం లేదు. మౌలిక సదుపాయాల లోపాలు.. అనేక సచివాలయాలు "జీరో-బడ్జెట్" మోడల్‌లో నడుస్తున్నాయి. నిరీక్షణ గదులు, తాగునీరు, సరైన పరిశుభ్రత వంటి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు దీనిని రాజకీయ ఘర్షణగా కాకుండా, అర్థవంతమైన సంస్కరణలకు ఒక అవకాశంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మేము ఈ కింది నిర్దిష్టమైన, ఆచరణాత్మక సిఫార్సులను సమర్పిస్తున్నాం. ఉన్నత స్థాయి స్వతంత్ర అధ్యయన కమిటీ. రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన 15 రోజుల్లోగా కమిటీని ఏర్పాటు చేయాలి. ఇందులో అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, పౌర సమాజం, మేధావులు మరియు పరిశోధకులకు ప్రాతినిధ్యం ఉండాలి. ఈ కమిటీ మూడు నెలల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలి. మానవీయ కోణంలో సిబ్బంది హేతుబద్ధీకరణ జనాభా ప్రాతిపదికన సిబ్బంది సర్దుబాటును (ఎ,బి,సి కేటగిరీలు) పూర్తి చేయాలి. అదనపు సిబ్బందిని నైపుణ్య పరీక్షల ద్వారా ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలి, ఎవరినీ తొలగించకూడదు. రాజకీయ రహిత వాలంటీర్ వ్యవస్థ పునరుద్ధరణ ఒక తటస్థ నియామక సంస్థ ద్వారా పరిమిత సంఖ్యలో వాలంటీర్లను (ప్రతి 100 ఇళ్లకు ఒకరు) నియమించాలి. వారికి రూ. 10,000 గౌరవ వేతనం, స్పష్టమైన విధులు మరియు కఠినమైన పనితీరు పర్యవేక్షణ ఉండాలి. సిబ్బంది సంక్షేమం పని వేళల్లో వెసులుబాటు, జిల్లా స్థాయిలో రహస్య కౌన్సెలింగ్ సేవలు, అర్హత ఆధారిత ప్రమోషన్లు, మహిళా సిబ్బందికి రక్షణ ప్రోటోకాల్స్ ప్రవేశపెట్టాలి. 8 గంటల పని దినాన్ని కచ్చితంగా అమలు చేస్తూ, అదనపు పనికి తగిన పరిహారం చెల్లించాలి. పంచాయతీ రాజ్ సంస్థలతో అనుసంధానం సచివాలయ సిబ్బందిని గ్రామసభలకు మరియు ఎన్నికైన ప్రతినిధులకు జవాబుదారీగా చేయాలి. సర్పంచులు, వార్డు సభ్యులకు రోజువారీ విధుల్లో స్పష్టమైన పర్యవేక్షణ అధికారాలు ఉండాలి. మౌలిక సదుపాయాలు, డిజిటల్ వ్యవస్థల ఆధునీకరణ.. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వారా అన్ని కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి. ఏకీకృత సర్వేలు, ఫిర్యాదుల ట్రాకింగ్, నిధుల వినియోగం కోసం ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను అమలు చేయాలి. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి.. ఏజెన్సీ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా, తక్కువ అవగాహన ఉన్న ప్రజలకు సేవలందించేందుకు హ్యామ్లెట్ స్థాయిలో 'మల్టీ పర్పస్ అసిస్టెంట్లతో' కూడిన ప్రత్యేక నమూనాను రూపొందించాలి. సమగ్ర సర్వే విధానం. ప్రతి శాఖ విడివిడిగా చేసే సర్వేల స్థానంలో, ఏడాదికి ఒకసారి మాత్రమే ఒ.టి.పి ఆధారిత సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలి. ఈ డేటాను అన్ని శాఖలు వాడుకునేలా చూడాలి. గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయాలనే నిజాయితీగల సంకల్పంతో గ్రామ-వార్డు సచివాలయ వ్యవస్థ ప్రారంభమైంది. మా సర్వే ప్రకారం, లక్ష్యం సరైనదే అయినప్పటికీ, అమలులో తీవ్ర లోపాలు ఉన్నాయి. పారదర్శకమైన, ఏకాభిప్రాయంతో కూడిన సంస్కరణల ద్వారా ఈ తప్పులను సరిదిద్దడానికి ప్రభుత్వానికి ఇదొక చారిత్రాత్మక అవకాశం. ఈ హెచ్చరికలను విస్మరిస్తే ప్రజాధనం వృథా కావడమే కాకుండా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంటుంది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ, పట్టణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం త్వరగా, నిర్ణయాత్మకంగా స్పందించాలని మేము కోరుతున్నాం. నిజాయితీగల విశ్లేషణ, సమిష్టి చర్యల ద్వారా మాత్రమే గ్రామ స్వరాజ్య స్వప్నాన్ని కాపాడగలం, బలోపేతం చేయగలం.

## మెట్ట రైతులకు సాగునీటి గండం



**కాకినాడ ప్రతినిధి (పల్లె వెలుగు దినపత్రిక):**

సాగునీటి లభ్యత లేక, బోరు బావుల కోసం అష్టకష్టాలు పడుతున్న రైతుల బాధలను తీర్చి ఆదుకునేందుకు ఉచితంగా బోర్లు వేయించాలని నిర్ణయం తీసుకున్న గత ప్రభుత్వం 'వైఎస్ఆర్ జలకళ' పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి అరకొరగా అమలు చేసి చేతులు దులుపుకుంది. ప్రధానంగా మెట్ట రైతాంగానికి సాగునీటి కష్టాలను తీర్చేందుకు దీన్ని ప్రవేశపెట్టి ఆ మేరకు దరఖాస్తులను స్వీకరించారు. వ్యవసాయానికి బోర్ల మీద ఆధారపడే పరిస్థితి మెట్ట ప్రాంతంలోనే ఉంటుంది. కనుక బోర్లు వేసి సాగునీటిని అందించడం ద్వారా వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా రైతులకు మేలు చేకూరే విధంగా దీన్ని అమలు చేయాలని గత ప్రభుత్వం భావించింది. చిన్న, సన్నకారు రైతులకు అండగా నిలవాలని భావించి గత ప్రభుత్వం నవరత్నాల పథకాల్లో ఉచిత బోరు బావులను చేర్చి 2020 సెప్టెంబరు 28న ప్రారంభించారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేయడంతో అరకొరగానే బోర్లు వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనికి 'ఎన్‌టిఆర్ జలసిరి' పథకంగా పేరు మార్పు చేశారు. అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నప్పటికీ ఈ పథకంలో ఒక్క బోరు కూడా వేయలేదు. దీంతో మెట్ట రైతాంగం సాగునీటి కష్టాలతో తీవ్ర స్థాయిలో సతమతం అవుతోంది. పుష్కలంగా పంటలు పండాల్సిన సమయంలో రైతాంగం కష్టాలను ఎదుర్కొంటున్నారు. జిల్లాలో రౌతులపూడి, ప్రత్తిపాడు, జగ్గంపేట, శంఖవరం, గండేపల్లి, గొల్లప్రోలు, పెద్దాపురం తదితర మెట్ట మండలాల్లో బోరు బావులు అందుబాటులోకి వస్తే వర్షాలు లేనప్పుడు పంటలకు సాగునీరు అందే అవకాశం ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో సక్రమంగా ఈ పథకం అమలు కాకపోవడంతో రైతులు తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కాకినాడ జిల్లాలో 3,118 దరఖాస్తులు అందగా కేవలం 1326 విఆర్ఓ లాగిన్‌కు వచ్చి ధ్రువీకరణ పొందాయి. వీటిలో 1,306 పరిపాలనా ఆమోదం పొందగా 926 బోర్లు వేశారు. వేసిన బోర్లలో విద్యుత్ సొంతంగా వేసుకున్న రైతులకు ప్రత్తిపాడు, కాకినాడ, కత్తిపూడి క్లస్టర్ల పరిధిలో 99 మోటార్లు ఉచితంగా అందజేశారు. ఇలా ఈ పథకం గత ప్రభుత్వ హయాంలో అతి తక్కువ మంది రైతులకు మాత్రమే అమలయ్యింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అయినా పథకం ముందుకు కదులుతుందని రైతన్నలు భావించారు. కానీ సుమారు 20 నెలలుగా ఈ పథకం ఊసే ఎత్తకపోవడంతో పక్కన పెట్టేశారా అనే అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకంలో భాగంగా బోర్లు వేసుకునేందుకు రైతులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నుంచి కూడా స్పష్టమైన సమాధానం రాకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటివరకూ ఎటువంటి మార్గదర్శకాలూ రానందున దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేదంటూ అధికారులు చెప్పుకొస్తున్నారు. భూగర్భ జలాలతో పంటలు పండించుకునే రైతులకు బోరు బావులతో సాగు నీటి భరోసా కల్పించేలా ప్రభుత్వం ఎన్‌టిఆర్ జలసిరి పథకాన్ని అమలు చేస్తోన్న నేపథ్యంలో చిన్న, సన్న కారు రైతుల వ్యవసాయ భూమిని సేద్యానికి అనుకూలంగా మార్చేందుకు భూగర్భ జలాలను సమవర్థవంతంగా సద్వినియోగం చేసుకునేలా బోర్ల నిర్మాణం పథకాన్ని కొనసాగించాలని కోరుతున్నారు.

## నేటి నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు



**అమలాపురం (పల్లె వెలుగు దినపత్రిక):**

నేడు శనివారం నుంచి అమలాపురంలోని కిమ్స్ ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం కానున్నాయి. శుక్రవారం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో హెలిప్యాడ్ స్థలపరిశీలన, హెలిప్యాడ్ ఏర్పాటు పనులను వేదిక కిమ్స్ ప్రాంగణాన్ని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎస్‌పి రాహుల్ మీనా అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఏర్పాట్లపై ఇంజినీర్లకు పలు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష ప్రపంచ వ్యాప్తంగా మరింత వ్యాప్తి చెందేలా, యువతలో భాష పై ఆసక్తి పెంపొందేలా ఈ మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా నిలుస్తాయన్నారు. ఈనెల 28 , మార్చి నెల 1 వ తేదీ శని ఆదివారాలలో స్థానిక కిమ్స్ ప్రాంగణంలో నిర్వహించబోయే తెలుగు మహాసభలకు ఎపి గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరి హాజరవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు గా విస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.రా ష్ట్రాల గవర్నర్లతో పాటుగా పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాలు నుంచి అతిరథమహా రధులు, వివిధ రంగాలకు చెందిన సెలబ్రిటీలు వస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కిమ్స్ ప్రాంగణ మునందు సభాస్థలి అతిథి గహాల ఏర్పాట్లను వారు పరిశీలించి అతిథి ఏర్పాట్లు ఎటు వంటి లోపాలకు తావు లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు ప్రతి తెలుగు వాడు ఈ మహాసభల విజయానికి తనవంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు.

# జాతీయ స్థాయిలో బీజేపీ పాట పాడుతున్న రేవంత్

**(పల్లె వెలుగు దినపత్రిక):**

బీజేపీ పాట పాడుతున్న రేవంత్ జాతీయ స్థాయిలో బీజేపీ విధానాలపై పోరాడుతున్నామని కాంగ్రెస్ అగ్రనాయకత్వం చెప్తూ వస్తున్నది. అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యం.. ఢిల్లీ పెద్దలే మా బాసులు.. జాతీయ స్థాయిలో బీజేపీ విధానాలపై పోరాడుతున్నామని కాంగ్రెస్ అగ్రనాయకత్వం చెప్తూ వస్తున్నది. అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యం.. ఢిల్లీ పెద్దలే మా బాసులు.. సోనియా దీవెనలు, రాహుల్ ఆశీస్సులు ముఖ్యం అంటూ బడి పిల్లోడు పాఠం అప్పగించినట్టు వీరాధి వీర విధేయతను చాటుకునే కాంగ్రెస్ నేతలు, సీనియర్‌మోస్ట్ లీడర్లు కొందరైతే.. ఇవే మాటలు చెప్తూ నటిస్తున్నవారు మరికొందరు. ఇలాంటి రెండు బ్యాచ్‌లు కాంగ్రెస్‌లో ఉన్నాయని రాజకీయ పరిణామాలను బట్టి అర్థమవుతున్నది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందులో ఏ కోవకు చెందుతారో అనేది బహిరంగ రహస్యమే. జాతీయ స్థాయిలో బీజేపీ, ప్రధాని నరేంద్రమోదీ విధానాలపై సమరశంఖం గట్టిగా పూరిస్తున్నట్టు రాహుల్‌గాంధీ అడపాదడపా చెప్తూనే ఉన్నారు. కానీ రేవంత్‌రెడ్డి మాత్రం.. రాహుల్‌గాంధీ వద్ద ఉద్యోగం చేస్తూ.. బీజేపీ పాట పాడుతున్నట్టు వ్యవహరిస్తున్నారు. బడే భాయ్ భజన చేస్తూ రాహుల్‌కు తలనొప్పిగా మారారని కాంగ్రెస్ పార్టీలోనే చర్చ నడుస్తున్నది. ఇప్పుడు జమిలి ఎన్నికలపై రేవంత్ స్వరంతో కొత్త జగడం తోడయింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లయింది. కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేండ్ల పూర్తి కాలం ఉంటారా? కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం నాటకాల్లో రెండో కృష్ణుడు, మూడో కృష్ణుడు మాదిరిగా ఎవరైనా వస్తారా అనే చర్చ నడుస్తున్నది. కానీ రేవంత్‌రెడ్డి మాత్రం తాను ఐదేండ్లు మాత్రమే కాదు.. పదేండ్లు ఉంటానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. తానే రాజు, తానే మంత్రి అని ఒంటెత్తు పోకడలు పోతున్నారు. కాంగ్రెస్‌లో రగులుతున్న అంతర్గత కుంపట్లలో ఈ మాటలతో మరింత ఆజ్యం పోసినట్టయింది. ఆ మాట చెప్పడానికి నువ్వెవరు? అంటూ కాంగ్రెస్ నేతలే నిలదీశారు. పదవులపై ఎవరికి వారు ప్రకటనలు చేసుకోవడం కాంగ్రెస్ సం స్కృతి కాదని నిప్పులు చెరిగారు. ఢిల్లీ పెద్దలు కూడా అక్షింతలు వేసినట్టు వార్తలు వచ్చాయి. దీంతో అబ్బే.. నేను అలా అనలేదు అంటూ రే వంత్‌రెడ్డి నాలుక మడతపెట్టారు. ముఖ్యమంత్రి పదవి ఐదేండ్లు ఉంటదో ఉండదో తెలియని రేవంత్‌రెడ్డి.. కొత్తగా ఐదున్నరేండ్ల లెక్క చెప్తున్నారు. ఇదెక్కడి లెక్క అనుకునే సందేహం కలుగకమానదు. ఇది బీజేపీ చెప్తున్న 'జమిలి' లెక్క. 2023 డిసెంబర్ 7న సీఎంగా ప్రమాణం చేసినప్పటి నుంచీ తాను పదేండ్లు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చునే ఉంటానని అనేక వేదికలపై, ఇంటర్వ్యూల్లో రేవంత్‌రెడ్డి ప్రకటిస్తూనే ఉన్నారు. 26 నెలల కాంగ్రెస్ పాలన చూస్తూ, 'రేవంత్ మార్క్' విధ్వంస విధానాలు గమనించిన తర్వాత కూడా అసలు కాంగ్రెస్ మళ్లీ గెలవడం కాదు కదా, కనీసం పరువు నిలుపుకొనే సీట్లు అయినా సాధిస్తుందా అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. గతంలో 1990 మార్చిలో మొదటిసారి బిహార్ సీఎంగా పదవి చేపట్టిన లాలూప్రసాద్ యాదవ్.. 20 ఏండ్లు సీఎంగా ఉంటానని చెప్పుకొన్నారు. 1995లో రెండోసారి గెల్చినప్పటికీ దాణా కుంభకోణంలో సీబీఐ అరెస్టుకు రంగం సిద్ధం చేయడంతో 1997లో పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత లాలూ జైలు పాలయ్యారు. మరోవైపు సుదీర్ఘ కాలం సీఎం పదవిలో ఉన్నవారు చాలామంది, తాము అలా ఉంటామని అహంభావంతో, గర్వంతో చెప్పుకోలేదు. ప్రస్తుతం దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు మూడే మూడు. తెలంగాణ, కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్. మూడు చోట్ల కూడా హామీలు భస్మాసుర హస్తాలై ఆ పార్టీ పరిస్థితులు తిరోగమనంలోనే ఉన్నాయి. ప్రజావ్యతిరేక విధానాలు, కాంగ్రెస్ మార్క్ కుంభకోణాలు చూసి.. మోసపోయినట్టు ప్రజలు గ్రహించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఎడతెగని పోరు సలిపిన బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు రెండుసా ర్లు పట్టం కట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమం త్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2019 లోక్‌సభ ఎన్నికలకు ఆరు నెలల ముందు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లి జయభేరి మోగించారు. 2018 డిసెంబర్‌లో రెండోసారి కేసీఆర్ సీఎం పీఠాన్ని అధిష్ఠించారు. ఈ కారణంగా 2023 నవంబర్‌లోనే అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. డిసెంబర్ 7న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రకరకా ల హామీలు, దుష్ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మభ్యపెట్టడంతో, అధిష్ఠా నం పెద్దలు కూడా గ్యారెంటీ కార్డుల పేరుతో గారడీ చేయడంతోడ బొటాబొటి ఓట్ల శాతంతో గెలిచింది. తెరవెనుక చంద్రబాబు ఆశీస్సులు, రాహుల్ మద్దతుతో రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. ఇక ఇటీవల రేవంత్‌రెడ్డి ప్రకటనలు చూ స్తుంటే ఆయన గాలిమేడలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతున్నది. అసెంబ్లీలకు, లోక్‌సభకు ఒకేసారి 2029 వేసవిలో జమిలి ఎన్నికలు నిర్వహిస్తామని కేంద్రంలోని బీజేపీ సర్కార్ చెప్తూ వస్తున్న ది. ఆ లెక్కను బట్టి రేవంత్‌రెడ్డి ఐదున్నరేం డ్ల పదవీ కాలం అనుభవిస్తానని చెప్తున్నారన్నమాట. మోదీ చెప్తున్న జమిలి ఎన్నిక లు సాధ్యమని విశ్వాసం ప్రకటిస్తూ, అలా తన పదవి మరో ఆరు నెలలు ఉంటుందని రేవంత్‌రెడ్డి మురిసిపోతున్నారు. తెలంగాణలో కుం భకోణాలు, అవకతవకల మధ్య కాంగ్రెస్ రెండేండ్ల పాలన గందరగోళంగా సాగుతున్నది. ఈ నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ సీఎం ఇలాంటి ప్రకటనలు చేయడంలో విశేషమేమీ లేదు. జమిలి ఎన్నికలకు కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకం. ప్రజాస్వామ్య విరుద్ధమైన జోడు ఎన్నికల విధానాన్ని మెజారిటీ రాజకీయ పక్షాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. జమిలి ఎన్నికలకు అవసరమైన రాజ్యాంగ సవరణలు ఇంకా జరగనేలేదు. రాజ్యాంగ మార్పుల అమలు కోసం కేంద్ర సర్కార్ సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదిక ఇవ్వడానికి ఇంకా సమయం కోరగా, కేంద్రం ఇటీవల పదవీకాలం పొడిగించింది. ఈ నేపథ్యంలో బీజేపీ సర్కార్ చెప్తున్న 'ఒకే దేశంఒకే ఎన్నికలు' లక్ష్యం 2029 పార్లమెంట్ ఎన్నికల నాటికి ఎంతవరకు నెరవేరుతుందో చెప్పడం కష్టం. అయినా, తాను ఉన్న పార్టీ అయిన కాంగ్రెస్ చెప్తున్న మాటలకు విరుద్ధంగా రేవంత్‌రెడ్డి జమిలి ఎన్నికలు జరుగుతాయని, తన పదవీకాలం మరో ఆరు నెలలు పెరుగుతుందని బహిరంగ ప్రకటనలు చేయడంపై ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి 'పలు అవసరాలు' వచ్చినప్పుడు రేవంత్ 'తగిన రీతిలో' ఆదుకుంటున్నారని, అందుకే పదవిలో కొనసాగుతున్నారని ఆ పార్టీలోనే కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక రాజకీయవర్గాల్లో చర్చ సంగతి చెప్పేదేమున్నది. అందుకే అతివిశ్వాసంతో 'నేనే రాజు, నేనే మంత్రి, నేనే ఐదున్నరేండ్లు సీఎం' అనుకుంటూ ప్రకటనలు చేసుకుంటున్నారు. గతంలో కొందరు కాంగ్రెస్ నేతలకు అధిష్ఠానం ఇచ్చిన స్వేచ్ఛకు, ఇప్పుడు రేవంత్‌రెడ్డిపై 'కొన్ని కారణాల రీత్యా' ఆధారపడటానికి మధ్య తేడా ఉన్నదని



విశ్లేషకులు చెప్తున్నారు. అదే రేవంత్‌లోని అతి విశ్వాసానికి, ఉత్తర కుమార ప్రగల్భాలకు కారణమని అంటున్నారు. కాంగ్రెస్ వ్యతిరేకించే జమిలి ఎన్నికలు కూడా వచ్చి తీరుతాయని రేవంత్ మాట్లాడటం వింత ప్రవర్తనగా కనిపిస్తున్నదని అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. తెలంగాణలో రెండేండ్ల కాంగ్రెస్ పాలనపై సబ్బండ వర్ణాల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొన్నది. అయినా మరో ఆరు నెలలు అదనంగా పదవిలో ఉండే అవకాశం వస్తుందంటూ రేవంత్ కలల్లో విహరిస్తున్నారు. ఈ కారణంగా 2023 నవంబర్‌లోనే అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. డిసెంబర్ 7న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రకరకా ల హామీలు, దుష్ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మభ్యపెట్టడంతో, అధిష్ఠా నం పెద్దలు కూడా గ్యారెంటీ కార్డుల పేరుతో గారడీ చేయడంతోడ బొటాబొటి ఓట్ల శాతంతో గెలిచింది. తెరవెనుక చంద్రబాబు ఆశీస్సులు, రాహుల్ మద్దతుతో రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. ఇక ఇటీవల రేవంత్‌రెడ్డి ప్రకటనలు చూ స్తుంటే ఆయన గాలిమేడలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతున్నది. అసెంబ్లీలకు, లోక్‌సభకు ఒకేసారి 2029 వేసవిలో జమిలి ఎన్నికలు నిర్వహిస్తామని కేంద్రంలోని బీజేపీ సర్కార్ చెప్తూ వస్తున్న ది. ఆ లెక్కను బట్టి రేవంత్‌రెడ్డి ఐదున్నరేం డ్ల పదవీ కాలం అనుభవిస్తానని చెప్తున్నారన్నమాట. మోదీ చెప్తున్న జమిలి ఎన్నిక లు సాధ్యమని విశ్వాసం ప్రకటిస్తూ, అలా తన పదవి మరో ఆరు నెలలు ఉంటుందని రేవంత్‌రెడ్డి మురిసిపోతున్నారు. తెలంగాణలో కుం భకోణాలు, అవకతవకల మధ్య కాంగ్రెస్ రెండేండ్ల పాలన గందరగోళంగా సాగుతున్నది. ఈ నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ సీఎం ఇలాంటి ప్రకటనలు చేయడంలో విశేషమేమీ లేదు. జమిలి ఎన్నికలకు కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకం. ప్రజాస్వామ్య విరుద్ధమైన జోడు ఎన్నికల విధానాన్ని మెజారిటీ రాజకీయ పక్షాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. జమిలి ఎన్నికలకు అవసరమైన రాజ్యాంగ సవరణలు ఇంకా జరగనేలేదు. రాజ్యాంగ మార్పుల అమలు కోసం కేంద్ర సర్కార్ సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదిక ఇవ్వడానికి ఇంకా సమయం కోరగా, కేంద్రం ఇటీవల పదవీకాలం పొడిగించింది. ఈ నేపథ్యంలో బీజేపీ సర్కార్ చెప్తున్న 'ఒకే దేశంఒకే ఎన్నికలు' లక్ష్యం 2029 పార్లమెంట్ ఎన్నికల నాటికి ఎంతవరకు నెరవేరుతుందో చెప్పడం కష్టం. అయినా, తాను ఉన్న పార్టీ అయిన కాంగ్రెస్ చెప్తున్న మాటలకు విరుద్ధంగా రేవంత్‌రెడ్డి జమిలి ఎన్నికలు జరుగుతాయని, తన పదవీకాలం మరో ఆరు నెలలు పెరుగుతుందని బహిరంగ ప్రకటనలు చేయడంపై ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి 'పలు అవసరాలు' వచ్చినప్పుడు రేవంత్ 'తగిన రీతిలో' ఆదుకుంటున్నారని, అందుకే పదవిలో కొనసాగుతున్నారని ఆ పార్టీలోనే కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక రాజకీయవర్గాల్లో చర్చ సంగతి చెప్పేదేమున్నది.

# ఉద్యం రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు

**జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్దార్థ రెడ్డి.**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27,**



ఉద్యం రిజిస్ట్రేషన్ పై అందరికీ అవగాహన ఉండాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్దార్థ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఉద్యం రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్దార్థ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ యువత వ్యాపార రంగాలపై ఆసక్తి ఉన్న వారు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలను కునేవారు ఉద్యమం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ పై ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలు పొందాలంటే ఉద్యం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకుని ఉండాలని అన్నారు. సదస్సులో ఉద్యం రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యత, ఎలిజిబిలిటీ ప్రమాణాలు, ఆన్‌లైన్ అప్లై చేసే విధానం, లాభాలు (లోన్లు, సబ్సిడీలు, ప్రాధాన్యత టెండర్లు మొదలైనవి) గురించి వివరంగావివరించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా చిన్న వ్యాపారాలు ప్రభుత్వం నుంచి సమగ్ర సాయం పొందడం, బ్యాంకు లోన్లు, సబ్సిడీలు, టెండర్‌లలో ప్రాధాన్యత వంటి ప్రయోజనాల కోసం సరైన దశలో ఉద్యం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకునేలా సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఈ డి సి మేనేజర్ విక్రమ్, అసిస్టెంట్ మేనేజర్ భుక్య శ్రీకాంత్, రిసోర్స్ పర్సన్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ రామేందర్, మహిళా సంఘాల సభ్యులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com